RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

సంపుటి:04 | సంచిక:356 | శుక్రవారం సెప్టెంబర్ 04, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00

# మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయండి..

## గవర్నర్‌కు సీఎం లేఖ

- తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామం
- మంత్రి కొండా సురేఖపై వేటు
- సీఎం రేవంత్‌రెడ్డి బర్తరఫ్‌కు గవర్నర్‌కు లేఖ
- రాజీనామాకు సురేఖ ససేమిరా
- చిన్నారెడ్డిపైనా కాంగ్రెస్ చర్యలు
- చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి
- మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద
- కుడా ఛైర్‌పర్సన్‌గా జి. సుధారాణి




హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మంత్రి కొండా సురేఖ , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. ఈ మేరకు హైకమాండ్ నిర్ణయం తీసుకుంది.

క్యాబినెట్ నుంచి సురేఖను తొలగించేందుకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ పంపారు. ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం కోరారు. రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. సీఎం లేఖపై గవర్నర్ త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

మిగతాది 2లో

### అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు:

## మంత్రి లోకేశ్



మిగతాది 2లో

అమరావతి: అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్టు తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ తెలిపారు.

### కవితకు దిల్లీ హైకోర్టు

## నోటీసులు



మిగతాది 2లో

## ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం ఉచిత ప్రవేశాలు.. అధ్యయనానికి కమిటీ

అమరావతి: ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాల మార్గదర్శకాల సవరణకు రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విద్యా హక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)(సి) ప్రకారం.. రాష్ట్రంలోని ప్రైవేటు అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలు కల్పించేందుకు ఉన్న మార్గదర్శకాలను సవరించే దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఈ ఏడాది జనవరి 13న ఇచ్చిన తీర్పు ప్రకారం... జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ప్రస్తుత నిబంధనలను సవరించి, పకడ్బందీగా అమలు చేసేందుకు పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ఛైర్‌పర్సన్‌గా 16 మంది సభ్యులతో కూడిన రాష్ట్ర స్థాయి కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు: కొండా సురేఖ

- హైకమాండ్‌ను సీఎం బ్లాక్‌మెయిల్ చేశారని వ్యాఖ్య
- తన వివరణ తీసుకోకుండానే బర్తరఫ్ చేశారని ఆరోపణ
- తనపై, మాజీ ఓఎస్డీ సుమంత్‌పై కుట్ర చేశారని వ్యాఖ్య



మిగతాది 2లో

### వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి

## విడుదలపై వైకాపా దుష్ప్రచారం

వైకాపా తప్పుడు ప్రచారంపై చంద్రబాబు ఆగ్రహం

జలాశయాల్లో నీటి సరఫరాపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శ



మిగతాది 2లో

- ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించాలని మంత్రులకు ఆదేశం
- రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం
- నిత్యావసర ధరల నియంత్రణకు చర్యలు
- నరసాపురం 6 వేల ఎకరాల భూముల సమస్య పరిష్కారానికి ఆదేశం
- సూర్యఘర్ వినియోగంలో ఏపీని మొదటి స్థానానికి తీసుకురావాలని లక్ష్యం
- స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఏడాదిలోపే పూర్తి చేయాలని ఆదేశం






# సంపాదకీయం

## పాశ్చాత్య వెలుగులే మనకు చీకట్లు!

మనం వాస్తవంగా ఒక అలసిన శతాబ్దంలో జీవిస్తున్నాం. ఈ ధరిత్రిపై భారత భూమికి సుదూర దేశాలలో గతించిన యుగాలలో నిర్మాణమైన మేథోసౌధం శిథిలాలలో నివసిస్తున్నాం. ఆ మేథోసౌధం మనదే అని విశ్వసిస్తున్నాం. అదొక తప్పుడు విశ్వాసం, భ్రమ. దానినుంచి బయటపడలేనితనం మనలను కుంగదీస్తోంది. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట మానవ తప్పిదం కారణంగా ఏదో ఒక దుర్ఘటన సంభవిస్తోంది. నేపాల్ వరద బీభత్సం, గాజాలో జాతి సంహారం, డోనాల్డ్ ట్రంప్ అరాచకత్వం ప్రపంచాన్ని బాధిస్తున్నాయి, వేధిస్తున్నాయి. మన జీవనోన్నతికి ఏ భావాలయితే తోడ్పడాలో అవే మనకు వ్యతిరిక్తమయ్యాయి.

'భవిష్యత్తుపై గతం తన వెలుగులు ప్రసరింపజేయడం మానేసినందున మనిషి మనసు అంధకారంలో సంచరిస్తోంది' అని రెండు శతాబ్దాల క్రితం అలెక్సిస్ డి టోక్‌విల్లే అనే ఫ్రెంచ్ మేధావి వ్యాఖ్యానించాడు. ఇప్పుడు మనమూ అటువంటి సంకటస్థితిలోనే ఉన్నాం. ఒక సంధికాలంలో కొట్టుమిట్టాడుతున్నాం. గతించిన కాలపు భావాలతో భవిష్యత్తులోకి వెళ్లడానికి ప్రయత్నించడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణం. యూరోప్ ఘనమైన గతం కానీ, అమెరికా ప్రశస్త వర్తమానం కానీ మన భవిష్యత్తుకు మార్గదర్శకాలు కాలేవు. పాశ్చాత్య ఆధునికత మాసిపోయింది. కొత్తదనాన్ని కోల్పోయింది. దుర్గంధాన్ని వెదజల్లుతోంది. అయినా మనం రోజూ దానికి మెరుగులు దిద్ది మన పిల్లలకు నేర్పుతున్నాం.

ప్రజాస్వామ్యాన్నే తీసుకోండి. అదొక సమ్మోహన సమున్నత ఆదర్శం. గత శతాబ్దంలో అది ఒక విప్లవాత్మక భావం. ఇప్పుడు ప్రపంచానికి ప్రామాణిక ఆదర్శం. దానినే మనం ఉదారవాద ప్రజాస్వామ్యం అని పిలుస్తున్నాం. ప్రజా సార్వభౌమత్వం అనే మరో సమున్నత భావాన్ని పోటీదాయక ఎన్నికల ద్వారా అధిక సంఖ్యాకుల పాలన ప్రాతిపదికన ప్రాతినిధ్య ప్రభుత్వంగా మార్చివేశాం. అయితే మనం ప్రజాస్వామ్యంగా భావిస్తున్న పాలనా పద్ధతులు కొద్దిమందికి మాత్రమే స్వపరిపాలనను సమకూర్చాయి. ఆధునిక ప్రజాస్వామ్యం నిజానికి ప్రజలు సాధికారత కోల్పోయేలా చేసింది. రాజ్య వ్యవస్థను సర్వశక్తిమంతం చేసింది. నాయకత్వాలు జవాబుదారీతనం లేకుండా వ్యవహరించేందుకు తోడ్పడింది. మీడియా పూర్తిగా కార్పొరేట్ నియంత్రిత రంగం కావడానికి దోహదం చేసింది. ధనశక్తికి అపార ప్రాధాన్యమిచ్చింది. ఇవన్నీ ప్రజలను నిస్సహాయులను చేశాయి. ప్రజా సార్వభౌమత్వం బోలుమాటగా మిగిలిపోయింది. ప్రజాకర్షక రాజకీయాలు, మెజారిటీవాదం ఎన్నికైన నిరంకుశ ప్రభుత్వాలు.. ఆధునిక ప్రజాస్వామ్య రుగ్మతలు కావు, అవి మనం ప్రజాస్వామ్యంగా అంగీకరించి, అమలు జరుపుకుంటున్న యంత్రాంగం సహజ పరిణామాలు.

మన మరో గొప్ప ఆదర్శం జాతిరాజ్యం. ఏదో ఒక దానికి 'చెందిన' భావన, సొంతవారని భావించేవారితో సాంగత్యం, అనుబంధం పెంపొందించుకోవడం ప్రతి వ్యక్తికీ ఒక మానసిక అవసరం. ఆధునిక యుగంలో ప్రపంచాన్ని 'జాతులు' అనే రాజకీయ సమాజాలుగా విభజించి సుస్థిరపరచడం ద్వారా ఈ స్వతస్సిద్ధ మానవ అవసరాన్ని తీర్చారు. ఈ రాజకీయ సమాజాలే జాతి రాజ్యాలు. నిశితంగా పరిశీలిస్తే జాతులు అనేవి ఊహాజనిత సమాజాలు. ఇవి అధికార కేంద్రాలుగా పనిచేస్తూ తమ పరిధిలోని ప్రతి ఒక్కరి నుంచి తిరుగులేని విధేయతను కోరతాయి. ఇక్కడే, జాతి రాజ్యాలతో సమస్యలు తలెత్తుతున్నాయి. జాతి రాజ్యాల చరిత్రను చూస్తే అవి మనుషులను కలిపి ఉంచలేదు సరికదా వేరు చేశాయి. 'మనం', 'వారు' అనే భావనను నెలకొల్పి వైషమ్యాలు రెచ్చగొట్టాయి. ఈ రాజకీయ సమాజాల ప్రభావంతో ఇరుగుపొరుగువారినీ ద్వేషించడం జరుగుతోంది. ఇరవయో శతాబ్ది యుద్ధాలే ఇందుకు నిదర్శనం. ఈ సంకుచిత జాతీయవాదం జాత్యహంకారంగానూ, యుద్ధోన్మాదంగానూ వెర్రితలలు వేసింది, వేస్తోంది. కూడు, గూడు, గుడ్డ మానవుని సహజ అవసరాలు. ఇవి అంత తేలిగ్గా తీరవు. తీరినా ఇంకా ఎన్నో కోరికలు ఉంటాయి. భౌతిక శ్రేయస్సును పరిపూర్ణంగా సమకూర్చుకోవాలని సదా స్వప్నిస్తాడు. ఆ స్వప్నసాధననే ఇరవయో శతాబ్దిలో 'అభివృద్ధి' అని చెప్పుకున్నారు. భౌతిక శ్రేయస్సును సమకూర్చుకోవడాన్ని మనం ఇప్పటికీ 'అభివృద్ధి'గా భావిస్తున్నాం. ఆ 'అభివృద్ధి' సాధనను ఒక ఉత్కృష్ట విషయంగా ఔదలదాలుస్తున్నాం. పారిశ్రామికీకరణ, పట్టణీకరణలతో అటువంటి అభివృద్ధిని సాధించాం.. ప్రైవేట్ ఆస్తి, స్వేచ్ఛా విపణి, అంతర్జాతీయ పెట్టుబడులకు ప్రాధాన్యమిచ్చే పెట్టుబడిదారీ ఆర్థిక విధానం ఆ అభివృద్ధికి ప్రధాన చోదకశక్తి. అయితే ఆ అభివృద్ధి స్వప్నాలు వికటిస్తున్నాయి. సిరిసంపదలు కొంతమందికి మాత్రమే అందుబాటులో ఉంటున్నాయి. సిరులు సృష్టించే శ్రమ జీవులకు ఏమీ దక్కడం లేదు. జీవన ప్రమాణాలు ఇతోధికంగా మెరుగుపడినప్పటికీ మనిషి ఆకాంక్షలూ పెరిగిపోయాయి. ఫలితంగా సహజవనరులు తరిగిపోతున్నాయి. మన ధరిత్రి మానవుని అవసరాలను తీర్చగలదేగానీ అతడి అపరిమిత భోగలాలసను సంతృప్తిపరచలేదు. ఈ కారణంగానే పలు సంక్షోభాలు, ముఖ్యంగా పర్యావరణ విధ్వంసం సంభవిస్తోంది.

## సీతంపేట రహదారి, వంతెన సమస్యపై గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్-- అరకు ఇన్‌చార్జ్ దొన్ను దొర ప్రత్యేక దృష్టి :-

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 3**

అల్లూరి జిల్లా అనంతగిరి: మండలంలోని కాసీపట్నం పంచాయతీ సీతంపేట గ్రామంలో మండల అధ్యక్షులు సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన టీడీపీ డోర్ టు డోర్ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (+జజ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్, అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఏ. పి. ఎస్. అర్. టి సి జోనల్ చైర్మన్ దొన్ను దొరతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.



కాసీపట్నం నుంచి సీతంపేట గ్రామం వరకు రహదారి నిర్మాణంతో పాటు వంతెన సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కిడారి శ్రావణ్ కుమార్ దొన్ను దొరలను కోరారు. రహదారి, వంతెన సౌకర్యం లేకపోవడంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువచ్చారు. గ్రామస్థుల సమస్యలను సానుకూలంగా విన్న కిడారి శ్రావణ్ కుమార్ దొన్ను దొరలు రహదారి, వంతెన సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేంద్ర, మాజీ మండల అధ్యక్షులు బుజ్జిబాబు, మాజీ ప్రధాన కార్యదర్శి ఆనందరావు, టీడీపీ నాయకులు లక్ష్మణ్, సురేష్, చంటి, సుందరరావు, నాగేష్, మత్యరాజు, హరి, శ్యామ్, శ్యామ్ మాజీ సర్పంచులు రామయ్య, అనగ్రయ్య, మహిళలు నిర్మల, సుశీల, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కవితకు దిల్లీ హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: 'ది పయనీర్' పత్రిక వ్యవహారంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవితకు దిల్లీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ పత్రికపై పరువు నష్టం ఆరోపణలు చేయొద్దని ఆమెను ఆదేశించింది. కవితతో పాటు మరో 14 మంది జర్నలిస్టులు, యూట్యూబ్ ఛానళ్లు, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపైనా కోర్టు ఆంక్షలు విధించింది.

## సీఎంకు బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరమేంటి?: ఆది శ్రీనివాస్

హైదరాబాద్: మంత్రి పదవి నుంచి కొండా సురేఖ (ఖశీఅఝ ూబతీవఎష్ట్రు) బర్తరఫ్ ఆమె స్వయం కృతాపరాధమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ఆమెకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అనేక అవకాశాలు ఇచ్చినట్లు చెప్పారు. ఈ మేరకు ఆయన ఓ వీడియో విడుదల చేశారు.

"కుటుంబ సభ్యులను కొండా సురేఖ అదుపులో పెట్టుకోలేకపోయారు. ఈ విషయంలో ఆమె విఫలమయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి (=వఝుత్‌ష్ట్ర =వుఎఎ)పై పదేపదే విమర్శలు చేసి ప్రభుత్వాన్ని, పార్టీని బలహీనపర్చే ప్రయత్నం చేశారు. కొండా సురేఖ వ్యవహార శైలిని ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సమగ్రంగా పరిశీలించారు. క్రమశిక్షణారాహిత్యాన్ని సహించవద్దనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధిష్ఠానాన్ని సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారని కొండా సురేఖ అబద్ధాలు చెబుతున్నారు. సీఎంకు ఆ అవసరమేంటి?

ఆమెకు ఇచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేదు. పదే పదే తప్పులు చేశారు. ముఖ్యమంత్రిపై కుటుంబసభ్యులు తీవ్ర ఆరోపణలు చేస్తుంటే కనీసం వారించలేదు. గతంలోనూ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సీఎం సర్దుకుపోయారు. ఇప్పుడు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడినా సీఎం ఎక్కడా బయటపడలేదు. సోనియా, రాహుల్‌పై గౌరవముంటే కాంగ్రెస్‌ను బలహీనపర్చే పనులు ఎందుకు చేశారు? కొండా సురేఖతో పాటు సీనియర్ నేత చిన్నారెడ్డిని కూడా పదవి నుంచి తప్పించారు. సీఎంకు చిన్నారెడ్డి చాలా ఇష్టమైన నాయకుడు. కానీ పార్టీకి నష్టం కలిగిస్తే ఎవరైనా ఒక్కటేనని సీఎం రేవంత్ భావించారు. పార్టీ, ప్రభుత్వాన్ని బలహీనపర్చే చర్యలను ఉపేక్షించబోమని అధిష్ఠానం స్పష్టం చేసింది" అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై వైకాపా దుష్ప్రచారం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: జలాశయాల్లో నీళ్లున్నా పంటలకు ఇవ్వట్లేదని గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని సీఎం చంద్రబాబు దుయ్యబట్టారు. వాటిని సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించాలని మంత్రులను ఆదేశించారు. క్యాబినెట్ భేటీ ముగిసిన అనంతరం మంత్రులతో సీఎం మాట్లాడారు. తాము చేసిన ప్రారంభోత్సవాలను వారి ఘనతగా గొడ్డలి పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫేక్ ప్రచారాలు చేయడంలో వైకాపా ముందుంటుందన్నారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువకు నీటి విడుదలపై ఆ పార్టీ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన ప్రతి మంచీ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మంత్రులు నిత్యం ప్రజల్లో ఉంటూ వారికి అన్ని వాస్తవాలు చెప్పాలన్నారు. ఈ సందర్భంగా జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజినీరింగ్ అధికారులను సీఎం అభినందించారు.

రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు సమాచారం అందించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు వాస్తవ పరిస్థితులు వివరించేందుకు అందరినీ భాగస్వాముల్ని చేద్దామన్నారు. నిత్యావసర ధరలు పెరగకుండా చూడాలని మంత్రులకు సీఎం సూచించారు. రైతు బజార్లలో బియ్యం తక్కువ ధరకు ఇస్తున్నట్లు ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల తెలిపారు. మిగిలిన వాటి ధరల నియంత్రణకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీఎం సూచించారు. సీడ్ బాల్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను సీఎం ఆదేశించారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు గెలుపొందేలా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లాల్లో జటిల సమస్యల పరిష్కారానికి వారిదే బాధ్యతని చెప్పారు. నరసాపురంలో ప్రజల అధీనంలో ఉన్న 6 వేల ఎకరాలకు పట్టాలు లేవని, రెండు నెలల్లో సమస్య పరిష్కరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి భూములు ఎక్కడున్నాయో గుర్తించి పట్టాలివ్వాలన్నారు. సూర్యఘర్ వినియోగంలో 4వ స్థానంలో ఉన్న ఏపీ మొదటి స్థానానికి రావాలన్నారు. 20 లక్షల కనెక్షన్లయినా వాడుకోవాలన్నారు.

### స్థానిక ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తిచేయాలి

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలన్నీ ఈ ఏడాదిలోపు పూర్తి చేయాలని అధికారులను సీఎం చంద్రబాబు ఆదేశించారు. వచ్చే ఏడాదికి ఏ ఎన్నికా మిగలకుండా కోర్టు సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. కోర్టు కేసులున్న 23 మున్సిపాలిటీలతో పాటు మిగిలిన 100 చోట్ల కూడా ఎన్నికలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## హైకమాండ్‌ను సీఎం రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశారు: కొండా సురేఖ

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తనను మంత్రివర్గం నుంచి తొలగించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. ఆమెను బర్తరఫ్ చేయాలంటూ గవర్నర్‌కు సీఎం లేఖ పంపిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కొండా సురేఖ మీడియా సమావేశం నిర్వహించారు.



"నా వివరణ తీసుకోకుండా బర్తరఫ్ నిర్ణయం తీసుకున్నారు. ఉరిశిక్ష పడిన ముద్దాయిని కూడా చివరి కోరిక ఏంటని అడుగుతారు. ఏ తప్పు చేయకపోయినా.. ఎందుకు చేస్తున్నామో చెప్పకుండా నన్ను బర్తరఫ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. మంత్రి పదవి నుంచి నన్ను తొలగించే ఉద్దేశం కాంగ్రెస్ హైకమాండ్‌కు లేదు. ఆ విషయం నాకు వంద శాతం తెలుసు. కానీ.. సీఎం రేవంత్‌రెడ్డి హైకమాండ్‌ను బ్లాక్‌మెయిల్ చేశారు. ఆమెను మంత్రి పదవి నుంచి తొలగిస్తారా? నన్ను రాజీనామా చేయమంటారా? అని సీఎం బెదిరించారు. నాతో పాటు మాజీ ఓఎస్డీ సుమంత్‌పై కుట్ర చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో పాటు ఎంపీ వేం నరేందర్‌రెడ్డి, సీఎం సోదరులు కొండల్‌రెడ్డి, తిరుపతిరెడ్డి కక్షగట్టారు. నాకు తెలియకుండా సుమంత్‌ను తప్పించారు. పోలీసులపై ఒత్తిడి తెచ్చి ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నారు.

### నేను తప్పు చేయలేదు.. అవమానంగా భావించను

నాపై చర్యలకు సిఫార్సు చేసిన క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి కూడా గతంలో కాంగ్రెస్‌ను తిట్టినవారే. గతంలో రోశయ్య, జైపాల్‌రెడ్డి కూడా ఇందిరాగాంధీని దూషించారు. మంత్రి పదవి నుంచి తొలగించినందుకు నేనేమీ బాధపడట్లేదు. నేను తప్పుచేయలేదు.. బర్తరఫ్‌ను అవమానంగా భావించడం లేదు. మేం ప్రజాబలం ఉన్న నాయకులం.. జనం మా వెంటే ఉంటారు. మంత్రులు, ఎమ్మెల్యేలూ.. మీరు సంతోషంగా ఉన్నారా?గుండెల మీద చేయి వేసుకుని చెప్పాలి. బయటకు వచ్చి మీ బాధలు చెప్పుకోండి. ప్రజాప్రతినిధులకే పనులు జరగని పరిస్థితి నెలకొంది.

### కాంగ్రెస్‌కు రాజీనామా చేసే ఆలోచన లేదు

హామీలు నెరవేర్చకపోవడం వల్ల ప్రజల్లో వ్యతిరేకత వస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితిపై ప్రభుత్వం సర్వే చేయించుకుంటే మంచిది. ఇప్పటికైనా అందరూ బయటకు వచ్చి ధైర్యంగా మాట్లాడాలి. పనులు జరగాలంటే ఎవరి వద్దకు వెళ్లాలో తెలియని స్థితిలో ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రజలకు సేవ, ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోతున్నామనే బాధ అందరిలోనూ ఉంది. బర్తరఫ్‌పై పునరాలోచించుకోమని చెప్పను.. పార్టీ తీరు మారాల్సిన అవసరముంది. మళ్లీ కాంగ్రెస్ పార్టీ గెలవాలంటే చాలా మార్పులు చేసుకోవాలి. రేవంత్‌రెడ్డి ఏకపక్షంగా వ్యవహరించడం సరికాదు. నావైపు ఒక వేలు చూపితే.. రేవంత్ వైపు నాలుగువేళ్లు చూపుతాయి. ప్లాన్-బిపై ఇంకా ఏమీ ఆలోచించుకోలేదు. ఎమ్మెల్యేగా కొనసాగుతా. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసే ఆలోచన లేదు" అని కొండా సురేఖ అన్నారు.

## మంత్రి కొండా సురేఖను బర్తరఫ్ చేయండి..

మొదటిపేజీ తరువాయి

### చిన్నారెడ్డి స్థానంలో గద్వాల్ విజయలక్ష్మి

మరోవైపు ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఉన్న చిన్నారెడ్డి స్థానంలో జీహెచ్ఎంసీ మాజీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని సీఎం రేవంత్ నియమించారు. రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా నేరెళ్ల శారద, కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్‌పర్సన్‌గా జి.సుధారాణి నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### ఏం జరిగిందంటే..

ఇటీవల పరకాల నియోజకవర్గం గీసుకొండలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఆమె తన వివరణ పంపారు. కుమార్తె వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. వాటితో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. మరోవైపు వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి. వివరణ ఇవ్వాలని ఆయనకూ డీఏసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలను హైకమాండ్‌కు పీసీసీ పంపింది.

కొండా సురేఖతో పాటు చిన్నారెడ్డి వ్యవహారంపై గత రెండు రోజులుగా కాంగ్రెస్ అధిష్ఠానంతో సీఎం రేవంత్, ముఖ్యనేతలు చర్చలు జరిపారు. 2023 డిసెంబరులో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పడిన మంత్రివర్గంలో స్థానం పొందిన సురేఖ వ్యవహారం గతంలో కూడా వివాదాస్పదమైనా, ఈసారి సీఎం రేవంత్‌రెడ్డి చర్యకు గట్టిగా పట్టుబట్టారు. పీసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి కూడా చర్య తీసుకోవాలనడం, పీసీసీ క్రమశిక్షణ కమిటీ సైతం అదే సిఫార్సు చేసిన నేపథ్యంలో అధిష్ఠానం కూడా వారిద్దరిపై వేటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

## అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ.. అర్హులకు కొత్త పింఛన్లు అందించాలని మంత్రులకు సూచించారు. కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. అక్టోబరులోగా స్థానిక ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని, ఎన్నికలు వాయిదా పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.

కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను కూడా త్వరగా పరిష్కరించి.. అన్ని స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మొదట పురపాలక ఆతర్వాత ఎంపీటీసీ, జడ్పీటీసీ, అనంతరం పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. స్థానిక ఎన్నికలు వాయిదా పడితే ఫైనాన్స్ కమిషన్ నిధులు నిలిచిపోయి.. రాష్ట్రానికి నష్టం జరుగుతుందనే దురుద్దేశంతో ప్రతిపక్షం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. విద్యాశాఖను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న కుట్రలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. మాట వినని అధికారులు, శాఖకు లేదా మంత్రికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరించే అధికారుల విషయంలో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుందామని తెలిపారు. ఇటీవల కొన్ని సమస్యలు ఒకరిద్దరు అధికారుల పనితీరుతోనే ఉత్పన్నమయ్యాయని అభిప్రాయపడ్డారు. వైద్య రంగంలో చిన్న పొరపాటు జరిగినా సోషల్ మీడియాలో.. ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ జరుగుతోందని, ఇలాంటి అంశాలపై కూడా మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. (సెప్టెంబరు 9న) అధినేత చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి, అన్యాయంగా నిర్బంధించి మూడేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని లోకేశ్ సూచించారు. నాటి దుశ్చర్య నుంచి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తీరును ప్రజలకు గుర్తు చేసేలా కార్యక్రమం ఉండాలన్నారు. ఎల్‌నినో ప్రభావం వల్ల నీటి కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున.. ముందస్తు ప్రణాళికలు, పొదుపు చర్యలతో సమస్యను అధిగమిద్దామని లోకేశ్ సూచించారు.

## బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన వైఫల్యాలు, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాయికల్ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతుల భారీ ర్యాలీ..





**జగిత్యాల జిల్లా( జన సముద్రశీ న్యూస్)**

ఈ రైతు సదస్సుకు ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ జెడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ హాజరయ్యారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలనలో రైతుబంధు రైతు బీమా నీరుగార్చడంతో పాటు వరి ధాన్యం సేకరణలో తరుగు పేరిట కోత.. వరి ధాన్యానికి బోనస్ ఎగవేత.. అరకొర విద్యుత్ సరఫరాతో రైతాంగాన్నీ ఇబ్బందులకు గురి చేయడం పట్ల.. నిరసన వ్యక్తం చేస్తూ రాయికల్ పట్టణంలో రైతు ర్యాలీ.. రైతు సదస్సు నిర్వహించారు.

రాయికల్ మండలంలో వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ జెండాలు, ప్రభుత్వ వ్యతిరేక విధానాల నిరసిస్తూ ప్లకార్డుల తో పట్టణంలోని గాంధీ విగ్రహం నుండి మార్కెట్ వరకు ర్యాలీ నిర్వచించారు.

# మునుగోడు నియోజకవర్గంలో రూ.76.20 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- పదేళ్ల పాటు బీఆర్ఎస్‌పై పోరాడిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగాలి: కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి
- అధిష్టానం నిర్ణయమే ఫైనల్.. రాహుల్ గాంధీ నిర్ణయానికి కట్టుబడి ఉంటా





**జన సముద్రం న్యూస్ నారాయణపూర్ సెప్టెంబర్ 3**

యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం నారాయణపూర్ మండలం సర్వేల్ గ్రామంలో రూ.76.20 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ నుంచి చల్మెడ వరకు సర్వేల్ లింగం వారి గూడెం సాయిగోని బావి మీదుగా రూ.32.90 కోట్ల వ్యయంతో నిర్మించనున్న డబుల్ రోడ్డు నారాయణపూర్ నుంచి సర్వేల్ వరకు 5 కిలోమీటర్ల మేర రూ.11 కోట్లతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణం సర్వేల్ నుంచి మునుగోడు మండలం పలివెల వరకు మల్లారెడ్డిగూడెం మీదుగా రూ.32.30 కోట్లతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్లు గతంలో 3.75 మీటర్ల వెడల్పుతో ఉండేవని ప్రస్తుతం ప్రతి గ్రామానికి కార్లు బైకులు బస్సులు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో రోడ్లను 5.5 మీటర్ల వెడల్పుతో అభివృద్ధి చేయాలని తాను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం వెంటనే స్పందించడంతో మునుగోడు నియోజకవర్గంలో 5.5 మీటర్ల వెడల్పుతో రోడ్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తన సోదరుడు ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతోనే నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి సాధ్యమవుతోందన్నారు. రోడ్ల అభివృద్ధి పనులకు గ్రామస్తులు అన్ని శాఖల అధికారులు ముఖ్యంగా మీడియా మిత్రులు జర్నలిస్టులు సహకరించాలని కోరారు. అలాగే ట్రిబుల్ ఆర్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ఎక్కువ నష్టపరిహారం అందేలా తాను చొరవ తీసుకున్నానని తెలిపారు. రాజకీయ అంశాలపై మాట్లాడుతూ పదేళ్లపాటు బీఆర్ఎస్ పార్టీపై పోరాటం చేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరగాలనేదే తన ఆలోచన అని స్పష్టం చేశారు. కష్టపడి పార్టీ కోసం పనిచేసిన నిజమైన కార్యకర్తలకు ఎలాంటి అన్యాయం జరగకూడదని వారిని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరికి ఏ పదవులు ఇవ్వాలనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయిస్తుందని అధిష్టానం నిర్ణయమే తుది నిర్ణయమని పేర్కొన్నారు. తన నాయకుడు రాహుల్ గాంధీపై తనకు పూర్తి నమ్మకం ఉందని ఆయన ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని తెలిపారు. మంత్రి వర్గ విస్తరణ మంత్రి పదవుల అంశం కూడా అధిష్టానం పరిధిలోనే ఉందని అదేవిధంగా కొండా సురేఖ అంశం కూడా అధిష్టానం వద్ద ఉందని అధిష్టానం ఏ నిర్ణయం తీసుకున్నా అదే ఫైనల్ అని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి స్పష్టం చేశారు

# వివేకానంద విద్యానికేతన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి, మెట్‌పల్లిలి**



మెట్‌పల్లి పట్టణంలోని లివివేకానంద విద్యానికేతన్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.లి ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో అలరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

కృష్ణాష్టమి సందర్భంగా పాఠశాల ఆవరణలో లిఉట్టి కొట్టే కార్యక్రమాన్నిలి ఉత్సాహభరితంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఆనందంగా పాల్గొనడంతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

ఈ సందర్భంగా లికృష్ణాష్టమి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు.లి శ్రీకృష్ణుడు ధర్మాన్ని కాపాడుతూ, అధర్మాన్ని అణచివేసి సమాజానికి సత్యం, ధర్మం, న్యాయం యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పారని తెలిపారు. భగవద్గీత ద్వారా శ్రీకృష్ణుడు అందించిన లికర్తవ్యనిష్ఠ, ధర్మబద్ధమైన జీవనం, మంచి మార్గంలో నడవడం వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. శ్రీకృష్ణుడి బాల్య లీలలు, ఆయన చూపిన చతురత, ప్రేమ, స్నేహం, ధైర్యం వంటి గుణాలను విద్యార్థులు తమ జీవితంలో అలవర్చుకోవాలని తెలిపారు. పండుగల ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు ఆధ్యాత్మిక విలువలనులి చిన్నారులకు పరిచయం చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు.

ఈ వేడుకలకు లిముఖ్య అతిథిగా కరస్పాండెంట్ శ్రీహరి గారు, ప్రిన్సిపల్ వేణుగోపాల్ గారులి హాజరయ్యారు. వారు విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లల్లో సృజనాత్మకతతో పాటు మన సంప్రదాయాలపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొని కృష్ణాష్టమి వేడుకలను విజయవంతంగా నిర్వహించారు.

# విద్యా సంస్థలలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3, 2026:**

విద్యాభివృద్ధిలో భాగంగా విద్యా సంస్థలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమిని మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన సకల సదుపాయాలు కల్పిస్తూ నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నాణ్యమైన విద్యా బోధన చేయాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పారదర్శకంగా చర్యలు తీసుకొని, ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ బికర్ణదాస్ లతో కలిసి తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి భూముల రీ సర్వే, సాదా బైనమా, భూభారతి, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. రీ–సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ–సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం నెన్నెల మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల తహసిల్దార్ శ్రీనివాస్ లతో కలిసి సందర్శించి భూముల రీ సర్వే, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, విచారణ కార్యక్రమాల నిర్వహణను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాలలలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. అదనపు గదుల పనులు దాదాపు తుది దశకు చేరుకున్నాయని, త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. భోజనశాల, వంటశాల లను పరిశీలించి విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆహారం తయారీలో శుభ్రత నిబంధనలు పాటించాలని సూచించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.

బెల్లంపల్లి మండలం మాలగురిజాల గ్రామ శివారులో గల భూములలో రైతులు వరి సాగు చేస్తున్న విషయాన్ని గమనించి వారితో మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో నెలకొన్న ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని, అధిక సాగునీటి అవసరం ఉన్న వరి సాగుతో నష్టపోయే ప్రమాదం ఉందని రైతులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సలెంట్ భాషా హై స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు.

**జన సముద్రం న్యూస్ పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 3**




పినపాక మండలం ,ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లోని ఎక్సలెంట్ భాష హైస్కూల్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో ముస్తాబై శ్రీకృష్ణుడి బాల్య లీలలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేస్తూ తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులను అలరించారు. కృష్ణాష్టమి విశిష్టతను వివరించేలా ఉపాధ్యాయులు విద్యార్థులకు పలు విషయాలను తెలియజేశారు. చిన్నారుల వేషధారణలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల ఆవరణలో కృష్ణాష్టమి వేడుకల సందర్భంగా ఆధ్యాత్మిక, పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన సెయింట్ థామస్ అల్టిట్యూడ్ పాఠశాల కృష్ణాష్టమి వేడుకలు





- రాధాకృష్ణుల వేషధారణలో అలరించిన చిన్నారులు

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 3:(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సెయింట్ థామస్ అల్టిట్యూడ్ హైస్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో ఆకట్టుకోగా, ఆటపాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుస్కూరి కార్తీక్‌రావు మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు, ధర్మం, సత్యం, ప్రేమ, మానవతా విలువలను విద్యార్థులు అలవరుచుకోవాలని అన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు పరిచయం చేయడం ద్వారా నైతిక విలువలు పెంపొందుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మర్రి అశోక్, వైస్ ప్రిన్సిపల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య,






- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3, 2026:**

ప్రభుత్వ పథకాల అమలు, గ్రామాల అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య అన్నారు. గురువారం జిల్లాలోని మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామపంచాయతీలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో వచ్చే సంవత్సరంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. గ్రామ అవసరాలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే పనులను ప్రణాళికలో చేర్చాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను స్వీకరించి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

అనంతరం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ.పద్మజతో కలిసి విద్యార్థులకు 30 సైకిళ్లను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో మెరుగైన విద్యా వాతావరణం, నాణ్యమైన బోధన అందుతున్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పడే విధంగా బ్లూ డాన్ స్వచ్ఛంద సంస్థ సైకిళ్లను అందించి సామాజిక బాధ్యతతో వ్యవహరించడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజేశ్వర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, మండల విద్యాశాఖ అధికారి రాథోడ్ రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్.ఐ.ఆర్, ప్రక్రియను వేగవంతం చేయాలి,





- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3, 2026:**

జిల్లాలో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని తాండూర్, నస్పూర్ తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి వివిధ రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించారు. తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో రాబోయే ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతి పనులు, రెవెన్యూ అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారులు చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ పనులను నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నస్పూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఎస్ఐఆర్ పనుల పురోగతి, 22–ఏ భూములకు సంబంధించిన పనులను సమీక్షించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని, 22–ఏకు సంబంధించిన అంశాలను పరిశీలించి పెండింగ్ పనులను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల రాజస్వ మండల అధికారి నూతన కార్యాలయ నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించి కార్యాలయ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి మోరపల్లి గ్రామస్తుల చేరిక

**జన సముద్రం న్యూస్ జగిత్యాల జిల్లా:**



తెలంగాణ రాజ్యాధికార పార్టీ జగిత్యాల కార్యాలయంలో గురువారం మోరపల్లి గ్రామానికి చెందిన పలువురు పార్టీలో చేరారు. జగిత్యాల జిల్లా సైనీ పాపన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మోరపల్లి గ్రామస్తులైన మైదం దశరథం, ఆగునూరి గంగరాజం, ఉప్పులేటి గంగాధర్, ముక్కెర శ్రీనివాస్ తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సైనీ పాపన్న వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం నూతనంగా పార్టీలో చేరిన వారు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి నూతన సీఐ కొండ్రు శ్రీనివాస్‌కు ఎమ్మార్పీఎస్ శుభాకాంక్షలు

**●ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ**

ఎల్కతుర్తి, సెప్టెంబర్ 3 (జనసముద్రం)

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కొండ్రు శ్రీనివాస్‌ను ఎమ్మార్పీఎస్ ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎల్కతుర్తి సర్కిల్ పరిధిలోని గ్రామాల ప్రజలకు పోలీస్ శాఖ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా విని, చట్టపరంగా పరిష్కరించేలా చర్యలు



తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, మహిళలు, చిన్నారుల భద్రత, యువతలో మాదకద్రవ్యాల వినియోగం అరికట్టడం, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలి

నూతన సీఐ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అడ్డూరి అనిల్ మాదిగ కోరారు. ప్రజలు--పోలీసుల మధ్య సత్సంబంధాలు బలోపేతం చేసి, పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెరిగేలా సేవలందించాలని ఆకాంక్షించారు. అనిల్ మాదిగ మాట్లాడుతూ సీఐ కొండ్రు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తి మండలంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపడి, అన్ని వర్గాల ప్రజలకు సమానంగా న్యాయం, రక్షణ లభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖకు ఎమ్మార్పీఎస్ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్ మాదిగ, అధికార ప్రతినిధి మారుపాక మధుకర్ మాదిగ, సీనియర్ నాయకులు అంబాల రవీందర్ మాదిగ, మేకల రవీందర్ మాదిగ, అంబాల సంపత్ మాదిగ, పోగుల రమేష్ మాదిగ, జూపాక సదానందం మాదిగ, మండల నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, అడ్డూరి ప్రశాంత్ మాదిగ, కోతులనడుమ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల అనిల్ మాదిగ, గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమిండ్ల నరేష్ మాదిగ, ఎంఎస్పీ గోపాల్పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు మంద అనిల్ మాదిగతో పాటు నాయకులు, ఎమ్మార్పీఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**●వేడుకల్లో అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

జనసముద్రం న్యూస్ దిల్‌సుఖ్‌నగర్ :

దిల్‌సుఖ్‌నగర్‌లోని ఎస్ఎస్ బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్‌లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధాదేవి వేషధారణలో అలరించారు. ఉపాధ్యాయులు చిన్నారులకు కృష్ణుడి జీవిత విశేషాలు, జన్మాష్టమి ప్రాముఖ్యతను వివరిస్తూ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

విద్యార్థుల ఆటపాటలు, నృత్య ప్రదర్శనలు,



కృష్ణుడి లీలలను ప్రతిబింబించే కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాఠశాల ప్రిన్సిపాల్ రాధ చిన్నారులకు విద్యార్థులకు జన్మాష్టమి విశిష్టతను వివరించి, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను చిన్ననాటి నుంచే అలవర్చుకోవాలని సూచించారు. వేడుకల్లో పాఠశాల డైరెక్టర్లు చంద్రశేఖర్, వర్ధన్ ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డిజిటల్ సర్వేకు రైతులు సహకరించాలి : వేల్పుల బాబురావు.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 3

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పినపాక మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న వానాకాలం 2026 పంటల నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే) కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు పరిశీలించారు. డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు వానాకాలం పంటల నమోదును సర్వే నెంబర్ల వారీగా జాగ్రత్తగా నమోదు చేయాలని వరి, ప్రత్తి, మిర్చి, ఆయిల్ పామ్, కూరగాయలు, కంది తదితర పంటల యొక్క రకాలను, సాగు విస్తీర్ణం,సాగునీటి వనరు,పంట నాటు వేసిన తేదీని జాగ్రత్తగా నమోదు చేయాలని పంట ఫోటోను అప్లోడ్ చేయాలని కోరారు. డిజిటల్ క్రాప్ సర్వే నందు నమోదు చేసిన పంటలను కొనుగోలు ఏజెన్సీలకు పంపటం జరుగుతుందనీ కావున రైతు సోదరులందరూ ఈ డిజిటల్ క్రాప్ సర్వే పంటల నమోదుకు వాలంటీర్లకు, వ్యవసాయ సిబ్బందికి సహకరించాలని కోరారు. అదే విధంగా



క్వింటాలుకు రూపాయలు 500 వరి సన్న ధాన్యం బోనస్ కొరకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన 7 సన్నరకాలను సాగు చేసిన రైతులు తప్పనిసరిగా వరి విత్తనాలు కొన్న డీలర్ల వద్ద పంటను సీడ్ సేల్స్ పోర్టల్ లో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, పట్టా లేని నాన్ డిఎస్ రైతులు, సొంత విత్తనాలను సాగు చేసుకుంటున్న రైతులు మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు. సెప్టెంబర్ 10 వ తారీకు చివరి తేదీ కావున రైతులు త్వరపడాలని కోరారు పినపాక మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, స్థానిక ఏఈఓ లతో కలిసి ఈ. బయ్యారం,పాత రెడ్డిపాలెం, జగ్గారం, టీ కొత్తగూడెం గ్రామాల్లో గల ఎరువుల దుకాణాలను పరిశీలించారు. యూరియా,డిఏపి, కాంప్లెక్స్, తదితర ఎరువుల నిల్వలను, స్టాకు రిజిస్టర్ లను పరిశీలించారు కేంద్ర ఎరువులు యాప్ నందు వివిధ ఎరువుల బుకింగ్ లను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు ఎరువుల పంపిణీలో రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అగ్రిస్టాక్ పోర్టల్ నందు ఇంకా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొనటువంటి రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ త్వరగా చేయాలనీ మండల వ్యవసాయ అధికారి స్థానిక ఏఈఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఈ. వెంకటేశ్వర్లు, ఏఈవోలు ఎం నాగేశ్వరరావు, టీ లలిత కుమారి, జానంపేట, సీతారాంపురం, చెగర్శల డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్లు వజ్జా రమేష్ , కారం రమేష్, లక్కి నితీష్ , రైతులు వీరభద్రరాజు, వీరకృష్ణ, రవి కుమార్, రైతులు పాల్గొన్నారు.

# హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 2, 2026:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026లో నోటీసుల జారీ అనంతరం సంబంధిత ఓటర్ల నుండి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, ప్రత్యేక ఉపపాలనాధికారి చంద్రకళ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, డి.ఎ.ఓ. రమేష్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ--2026లో హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని



తెలిపారు. ఈ క్రమంలో మార్కింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి ఓటర్లు అందిస్తున్న ధ్రువపత్రాల విచారణ వేగవంతం చేయాలని, అర్హత గల ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలని తెలిపారు. జాబితాలో గల ఓటర్లు తమ వివరాలను సమర్పించేలా రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా చర్యలు తీసుకోవాలని, ఎస్.ఐ.ఆర్.--2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్‌లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.

అమంగల్ పట్టణంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా లిటిల్ స్కాలర్స్ టెక్నో స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో, అత్యంత ఉత్సాహభరితంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి శ్రీకృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో పాల్గొని నిర్వహించిన క్యాట్‌వాక్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల అందమైన వేషధారణలు, వారి చక్కటి నడకలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. క్యాట్‌వాక్ అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రూప్ ఫోటోలు దిగారు. అనంతరం శ్రీకృష్ణుడి బాల్య లీలలను గుర్తు చేసే విధంగా నిర్వహించిన ఉట్టి కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా జరిగింది. చిన్నారులు ఎంతో ఆసక్తితో, ఆనందంతో ఉట్టి కార్యక్రమంలో పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకువచ్చారు.

ఈ కార్యక్రమంలో 117 మంది విద్యార్థులు కృష్ణుల, గోపిక, రాధా వేశాధారణలో ఉత్సాహంగా పాల్గొనగా, వారి తల్లిదండ్రులు కూడా కార్యక్రమానికి హాజరై చిన్నారులను ప్రోత్సహించారు. పాఠశాల ప్రాంగణం




చిన్నారుల కృష్ణ, రాధ, గోపికల వేషధారణలతో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ చుక్క అల్లాజీ గౌడ్. మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియజేయడంతో పాటు, వారిలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

పాఠశాల కరస్పాండెంట్ చుక్క సావిత్రి. మాట్లాడుతూ, విద్యతో పాటు విద్యార్థులలో సాంస్కృతిక విలువలను పెంపొందించడం పాఠశాల ప్రధాన లక్ష్యాలలో ఒకటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాంలో ఉపాధ్యాయులు చెన్నయ్య, హైమావతి, శ్రీజన్య, లక్ష్మి, అలేఖ్య, జ్యోతి, వీరమణి, రాజేశ్వరి,



స్వప్న, మమత, నందిని, నవ్య, భరత్,శ్రీశైలం తదితరులు పాల్గోన్నారు

# 1000 రోజులు గడిచినా హామీల అమలు ఏది?

**●సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలతో రైతులతో కలిసి కందుకూరులో బీఆర్ఎస్ నిరసన**

కందుకూర్ ప్రతినిది శ్రీకాంత్ గుప్తా (సెప్టెంబర్ 3)

మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారి ఆదేశానుసారం, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ కందుకూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన 100 రోజుల హామీల కార్డులను ప్రజలకు పంపిణీ చేస్తూ, హామీల అమలు పరిస్థితిపై ప్రజలకు వివరిస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో ఆయా హామీల అమలు పరిస్థితిపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంతో పాటు వ్యవసాయం, విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు.

“100 రోజుల్లో హామీల అమలు చేస్తామని చెప్పి.. 1000 రోజులు పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వం



ప్రజలకు జవాబు చెప్పాలి. రైతులు, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుంది” అని నాయకులు పేర్కొన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత త్వరగా అమలు చేయాలని, రైతులు మరియు ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమం కందుకూరు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మన్నె జయేందర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్ రెడ్డి, సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి,సదానంద గౌడ్, సామ ప్రతాపరెడ్డి, కాకి దశరథ్, లచ్చా నాయక్, మహిళా అధ్యక్షురాలు ఇందిరా దేవేందర్, జయమ్మ, తాళ్ల కార్తీక్, దీక్షిత్ రెడ్డి, ఉపాధ్యక్షులు లక్ష్మీ నర్సింహా రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ దేవరాశెట్టి చంద్రశేఖర్, మహేశ్వరం మండల అధ్యక్షుడు రాజు నాయక్, అంబయ్య యాదవ్ తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

# రైతన్నను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం: పగడాల సతీష్ రెడ్డి.

జన సముద్రం న్యూస్, పినపాక నియోజకవర్గం ప్రతినిధి, సెప్టెంబర్ 3.

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించి రైతులను నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండల నాయకులు ఆరోపించారు. బీఆర్ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి అధ్యక్షతన రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన



తర్వాత రైతుల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో రైతులకు అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన అనంతరం వాటిని విస్మరించిందని మండిపడ్డారు. రైతు భరోసా, రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వం స్పష్టమైన చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు.

పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులు, ఎరువులు, విత్తనాల ధరలు రైతులపై తీవ్ర భారం మోపుతున్నాయని, రైతుబంధును రైతుభరోసాగా మార్చి నిర్వీర్యం చేశారని, రైతుభరోసా, రుణమాఫీ, వరి బోనస్ హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన అట్టర్ ఫ్లాప్ అని, రానున్న ఎన్నికల్లో రైతులు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బందగి మృతి పట్ల ఎమ్మెల్యే బాలునాయక్ సంతాపం



జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని కందుకూరు గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు ఎండి మైనోద్దీన్ కుమారుడు బందగి బుధవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని,దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రి చేరుకొని బందగి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే బాలు నాయక్ బందగి మృతి పట్ల దిగ్భాంతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు బందగి ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వెంకటయ్య, దేవరకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్, చందంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లారెడ్డి,డిండి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు, మైనంపల్లి సర్పంచ్ రామ్ సింగ్ నాయక్ తదితరులు పాల్గొని బందగి మృతికి సంతాపం తెలిపారు.

# బందగీ మృతి బాధాకరం:-మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03: డిండి :-

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు ఎండీ మైనోద్దీన్ కుమారుడు బందగీ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. గురువారం కందుకూరు గ్రామంలో బందగీ మృతదేహానికి రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన తీవ్ర దిగ్భ్రాంతి,సంతాపం వ్యక్తం చేశారు. అనుకోని రీతిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడిని కోల్పోవడం ఎంతో విషాదకరమని అన్నారు. బందగీ మృతితో



కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని,మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు,ఎర్రగుంటపల్లి సర్పంచ్ మాల్ రెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,ఉప్పుగంటి అంజల్ రావు, పేట వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## వెల్లంకి ఫుడ్స్ సంస్థ నుంచి పోలీసు శాఖకు భారీ సహాయం

- రూ.8 లక్షలతో 40 రోడ్డు భద్రత బారికేడ్లు
- ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా ప్రారంభం

**చింతపల్లి, సెప్టెంబర్ 3 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**





రహదారి ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతను లక్ష్యంగా చేసుకుని వెల్లంకి ఫుడ్స్ అధినేత వెల్లంకి శంకర్‌రావు రూ.8 లక్షల సొంత నిధులతో తయారు చేయించిన 40 రోడ్డు భద్రత బారికేడ్లను దేవరకొండ పోలీసు శాఖకు అందజేశారు. గురువారం చింతపల్లి మండలం తీదేడు గేటు సమీపంలోని వెల్లంకి ఫుడ్స్ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని బారికేడ్లను ప్రారంభించి పోలీసు అధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ హైదరాబాద్––నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై అధిక రాకపోకల కారణంగా ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని అన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాల్లో బారికేడ్ల ఏర్పాటు ద్వారా వాహనాల వేగాన్ని నియంత్రించి రహదారి భద్రతను మెరుగుపరచవచ్చని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, అతివేగానికి దూరంగా ఉండడం ప్రతి వాహనదారుడి బాధ్యత అని సూచించారు. ఈ సందర్భంగా దాత వెల్లంకి శంకర్‌రావు మాట్లాడుతూ రోడ్డు భద్రతతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు తన వంతు సహకారం కొనసాగుతుందని తెలిపారు. భవిష్యత్తులో అవసరమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు కూడా సహాయం అందిస్తానని ప్రకటించారు. నేరాల నియంత్రణ, ప్రమాదాల గుర్తింపు, అసాంఘిక కార్యకలాపాల పర్యవేక్షణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. పోలీసు అధికారులు మాట్లాడుతూ ప్రజల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, కొత్త బారికేడ్ల ఏర్పాటు వల్ల ట్రాఫిక్ నియంత్రణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని తెలిపారు. ప్రజలు రహదారి భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, కొండమల్లేపల్లి సీఐ నవీన్ కుమార్, దేవరకొండ సీఐ వెంకట్ రెడ్డి, కొండమల్లేపల్లి ఎస్ఐ రమేష్, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, తీదేడు మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీ కొండూరు పవన్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల వెంకటయ్య గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, చందంపేట మండల అధ్యక్షుడు దొండేటి మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, వీఫీఓ విజయ్, కార్యదర్శులు కిరణ్ కుమార్, చంద్రశేఖర్, కసారపు శ్రీను, గునమోని కొండల్‌తో పాటు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి సరఫరా ప్రణాళిక బద్ధంగా చేపట్టాలి,





- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 3, 2026:**

ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే నేపథ్యంలో నీటి సరఫరా ప్రణాళికబద్ధంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి. చంద్రయ్య, వి.రాములు, జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి నీటిపారుదల, వ్యవసాయ, పంచాయితీ, మత్స్య, పర్యాటక శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సరఫరా చేసేందుకు ప్రణాళిక కార్యాచరణ రూపొందించి ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. చెరువులకు సమీప అటవీ ప్రాంతాలలో ఎలాంటి ఆక్రమిత చర్యలకు పాల్పడకుండా నిబంధనల ప్రకారం అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వ్యవసాయ, రెవెన్యూ, అటవీ అధికారుల సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున నీటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని, నీటి విడుదలలో ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ తదుపరి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల చివరి సర్వసభ్య సమావేశం: అభివృద్ధి పనులపై ప్రజాప్రతినిధుల అసంతృప్తి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 03/ జనసముద్రం న్యూస్**





స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన, ఎంపీడీవో ఎం. భారతి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగియనుండటంతో ఇదే వారికి చివరి సమావేశం గురువారం నిర్వహించారు. పూర్తయిన ఇనుగంటివారిపేట వాటర్ ట్యాంక్‌ను వాడుకలోకి తేకపోవడంపై ఎంపీపీ జ్యోత్స్న, వైస్ ఎంపీపీ-2 సత్య మదన్ బాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రారంభోత్సవం కోసం వేచి చూస్తున్నామని కార్యదర్శి సురేఖ తెలుపగా, వాటర్ ట్యాంక్‌ను ఇప్పటికే పంచాయతీకి అప్పగించామని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రకాష్ స్పష్టం చేశారు. నిధుల మంజూరు కాగానే కూనవరం, ముగ్గళ్ల, రాపాక-కోటికేశవరం, చినకొండేపూడి-నాగంపల్లి రోడ్డు పనులు ప్రారంభిస్తామని ఆర్ అండ్ బి ఏఈ తెలిపారు. బొబ్బిల్లంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ గోడ ఆక్రమణలను తొలగించి పనులు చేపడతామన్నారు. రైతులకు సరిపడా యూరియా అందడం లేదని వైస్ ఎంపీపీ సత్యం మదన్ మోహన్ బాబు ధ్వజమెత్తారు. గ్రామాల్లో, ఆలయాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, గణేష్ నవరాత్రుల మండపాలకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు తీసుకోవాలని మండల ఎస్సై శ్రీను నాయక్ సూచించారు. సమావేశం ముగింపులో సెప్టెంబర్ 23తో పదవీకాలం పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సర్వసభ్య సమావేశం నందు ఎంపీడీవో భారతి ఎంపీటీసీలైన కుమ్మిరిశెట్టి వెంకటేశ్వరరావు, ఉస్సే ఏసమ్మ,ముదునూరి సుబ్బలక్ష్మి, తాడేపల్లి వెంకట్రావు, మాకిరెడ్డి దేవి, సుంకవల్లి నారాయణ(సత్తిబాబు), వైస్ ఎంపీపీ ముదునూరి సురేష్ రాజు, మరొక వైస్ ఎంపీపీ సత్యం మదన్మోహన్ బాబు, ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న ను, జడ్పిటిసి చల్లమళ్ళ వెంకటలక్ష్మి, మండల సలహాదారులు చల్లమళ్ళ సుజీరాజు, కో ఆప్షన్ సభ్యుడు షేక్ ఇబ్రహీం లను మెమొంటోలతోనూ, సాలువాలతోనూ,పూల మాలలతోనూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అంకం శ్రీనివాస్,ఎంఈఓ స్వామి నాయక్,ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, మండల వ్యాప్తంగా ఉన్న పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ నూతన జోనల్ కమిటీ పరిచయం





**జన సముద్రం న్యూస్ సికింద్రాబాద్ 3 సెప్టెంబర్**

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి: యూనియన్ నాయకులు

హైదరాబాద్, సెప్టెంబర్ 2: టీజీఎస్ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ గ్రేటర్ హైదరాబాద్ నూతన జోనల్ కమిటీ పరిచయ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. జోనల్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ. శ్రీధర్‌ను కలిసి నూతన జోనల్ కమిటీ సభ్యులను పరిచయం చేశారు.

అనంతరం సికింద్రాబాద్ రీజియన్ కమిటీ సభ్యులను రీజినల్ మేనేజర్ సుచరితకు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డి. గోపాల్, రాష్ట్ర కార్యదర్శులు నగేష్ పటేల్, జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాస్‌తో పాటు గ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని రీజినల్ అధ్యక్ష, కార్యదర్శులు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

జోనల్ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి ఏఎస్ రెడ్డి, ఇతర జోనల్ కమిటీ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

### కంటోన్మెంట్ డిపోలో ఘన స్వాగతం

అంతకుముందు కంటోన్మెంట్ డిపోలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో జోనల్ ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాది మంది ఆర్టీసీ ఉద్యోగులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఎంప్లాయీస్ యూనియన్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటిస్తూ బస్సు గుర్తుకు బ్రహ్మరథం పట్టారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు సాగుతామని యూనియన్ నాయకులు తెలిపారు.

## సుబేదారి మహిళా పోలీస్‌స్టేషన్‌లో సీఐ పులి రమేష్,సూర్య ప్రసాద్ లకు వేద ఆశీర్వచనం

- పోలీస్ అధికారులకు వేద ఆశీర్వచనం : శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

**హనుమకొండ, సెప్టెంబర్ 3 (జనసముద్రం):**



హనుమకొండ జిల్లా సుబేదారి మహిళా పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ పులి రమేష్‌ను వీరశైవ జంగమ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శ్రీ పశుపతినాథ్ దేవస్థాన ఆలయ అర్చకులు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సీఐ పులి రమేష్ కి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించి, ఆయన చేపట్టిన నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ మహిళలు, బాలికలు, బాధితులకు అండగా నిలిచి, ప్రజల సమస్యలను సానుభూతితో పరిష్కరించే విధంగా మెరుగైన పోలీస్ సేవలు అందించాలని కోరారు. పోలీస్ శాఖలో తన సేవల ద్వారా ప్రజల మన్ననలు పొందుతూ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని శివశ్రీ సదా నిరంజన్ సిద్ధాంతి వేద ఆశీర్వచనం అందించారు. అదేవిధంగా మడికొండ సీఐగా బదిలీపై వెళ్తున్న సూర్య ప్రసాదరావును కూడా కలిసి ప్రత్యేక వేద ఆశీర్వచనం అందించినట్లు ఆయన తెలిపారు. ఇప్పటివరకు అందించిన సేవలను అభినందిస్తూ, నూతన బాధ్యతల్లో కూడా సమర్థవంతంగా పనిచేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. పోలీస్ అధికారులు ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలకు దైవబలం తోడై మరింత విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకుంటూ ఇద్దరు పోలీస్ అధికారులకు వేద ఆశీర్వచనం అందించినట్లు శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి పేర్కొన్నారు.

## బందగీ అకాల మరణం తీరని లోటు:-పల్లా వెంకట్ రెడ్డి

**జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 03: డిండి :-**



నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎండీ మైనోద్దీన్ పెద్ద కుమారుడు బందగీ అకాల మరణం చెందడం తీవ్ర దిగ్భ్రాంతిని, తీవ్ర విచారాన్ని కలిగించిందని సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ పల్లా వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కందుకూరు గ్రామంలో ?బందగీ భౌతికకాయాన్ని దర్శించిన ఆయన, మృతదేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న యువకుడు బందగీ చిన్న వయసులోనే మరణించడం ఎంతో బాధాకరం అన్నారు. నిరంతరం ప్రజా పోరాటాలలో, రైతు సమస్యల పరిష్కారంలో నిమగ్నమయ్యే రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు మైనోద్దీన్ కుటుంబానికి ఈ ఘటన తీరని లోటును మిగిల్చిందన్నారు. నిరుపేదలు,రైతుల హక్కుల కోసం పోరాడే మైనోద్దీన్ కి కొడుకు దూరం కావడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. అమరుడు బందగీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ,పుత్రశోకంలో ఉన్న వారి కుటుంబ సభ్యులకు తన తీవ్ర సానుభూతిని తెలిపారు. కుటుంబానికి కష్ట సమయంలో మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. ?ఈ కార్యక్రమంలో పల్లా నరసింహారెడ్డి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ ఎ జిల్లా కార్యదర్శి, పల్లా దేవేందర్ రెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి, స్టాలిన్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి,జిల్లా ?కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి,గురిజా రామచంద్రం,ఎస్ కనకాచారి,తిప్పర్తి విజేందర్ రెడ్డి,బొల్లె శైలేష్,కుంభం జయ రాములు,దేప సుదర్శన్ రెడ్డి,పోలె వెంకటయ్య,వలమల్ల ఆంజనేయులు,వినయ్ మరియు పార్టీ, రైతు సంఘం ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

## బాలకృష్ణుల సందడితో నవోదయ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**చింతపల్లి, సెప్టెంబర్ 3 (జనసముద్రం న్యూస్ ప్రతినిధి):**





చింతపల్లి మండలం కుర్మేడు గేటు నవోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా పాఠశాల కరస్పాండెంట్ అనంతుల జంగయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు రాధా––కృష్ణుల వేషధారణలో అలరించగా, గోపికల నృత్యాలు, భక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగాఉట్టి కొట్టే (దహిహాండీ) కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. బాలకృష్ణుల సందడితో పాఠశాల ఆవరణ కృష్ణభక్తితో కళకళలాడింది. ఈ సందర్భంగా అనంతుల జంగయ్య గౌడ్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జీవితం ధర్మం, కర్తవ్యనిష్ఠ, ప్రేమ, మానవతా విలువలకు ప్రతీక అని అన్నారు. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వంశీకృష్ణ, పాండు, వెంకటేష్, సంధ్యారాణి, కావ్య, మమత, మాలతి, అమ్రిన్, స్వప్న, మౌనిక, శ్రావణి, రాణి, విద్యార్థులు, విద్యార్థినులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టీడీపీ యువ నాయకులు గౌతమ్ రెడ్డి నేటి పర్యటన వివరాలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, సెప్టెంబర్ 3;**



మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయులు, టీడీపీ యువ నాయకులు నేడు 5.9.2026 అనగా శుక్రవారం ఉదయం 11 గంటలకు వెల్దుర్తి మండలం గొట్టిపాళ్ల నందు రాజబోయిన చిన్న మార్కొండయ్య కుమారుడి వివాహం మహోత్సవంలో, ఉదయం 11.30 నిమిషాలకు మాచర్ల మున్సిపల్ కార్యాలయం వెనుక బజారులో బత్తుల కొండా కుమారుడి వివాహ మహోత్సవంలో, మధ్యాహ్నం 12 గంటలకు మాచర్ల పట్టణంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం నందు వీర్ల వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ మహోత్సవంలో, మధ్యాహ్నం 12.30 నిమిషాలకు మాచర్ల పీడబ్ల్యూడీ కాలనీలో పగడాల వెంకటేశ్వర్లు కుమారుడి వివాహ మహోత్సవంలో, మధ్యాహ్నం 1 గంటలకు మాచర్ల మండలం, తాళ్లపల్లి గ్రామంలో పగడాల నాగేశ్వరరావు కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొంటారు.

**రాత్రి షెడ్యూల్ ....**

రాత్రి 7.30 నిమిషాలకు కారంపూడి పట్టణంలోని జీవీఆర్ కళ్యాణ మండపంలో బత్తుల రాముడు కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొంటారు. రాత్రి 8 గంటలకు కారంపూడి మండలం భట్టువారిపల్లె గ్రామంలో సాగా యేగయ్య కుమారుడి వివాహ మహోత్సవంలో పాల్గొంటారని మాచర్ల శాసన సభ్యుల వారి కార్యాలయం తెలియజేసింది

## విద్యార్థులకు ప్రభుత్వ షూల పంపిణీ

**జగిత్యాల జిల్లా జనసముద్రం**





మోరపల్లి ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందజేసిన షూలను విద్యార్థినీ, విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్ మరియు పంచాయతీ పాలకవర్గ సభ్యుల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ కట్ట రాజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం అందిస్తున్న పథకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# టైగర్ కా హుకూం.. 'జైలర్ 2' విడుదల తేదీ ఖరారు



మాఫియా, ప్రతీకార నేపథ్యం, కుటుంబ అంశాల మేళవింపుగా రూపొంది ప్రేక్షకుల్ని విశేషంగా ఆకట్టుకున్న చిత్రం 'జైలర్'. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ ప్రధాన పాత్రలో నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ చిత్రానికి సీక్వెల్ రానున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా విడుదల ఖరారైంది. 'జైలర్ 2' రిలీజ్ డేట్‌పై ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్నప్పటికీ తాజాగా టీమ్ అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 15న దీన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపింది.'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుందని గతంలో శివరాజ్ కుమార్ తెలిపారు.

# ఇలాంటి విజయం దశాబ్దానికి ఒకసారే



ఇది మన ఇంట్లో ఆడపిల్ల కథ... మన అమ్మానాన్నల కథ అనే అనుభూతిని కలిగించడంతోనే 'ఇరుముడి' సినిమాకి ఇంత ఆదరణ లభించిందన్నారు శివ నిర్వాణ. ఆయన దర్శకత్వంలో... రవితేజ కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రమే 'ఇరుముడి'. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. ఆగస్టు 21న విడుదలై రికార్డుస్థాయి వసూళ్లతో విజయవంతంగా ప్రదర్శితమవుతోందీ చిత్రం. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాద్‌లో చిత్రబృందం విలేకర్ల సమావేశం నిర్వహించింది. దర్శకుడు మాట్లాడుతూ "భావోద్వేగాలు, వాస్తవికత ఉట్టిపడే ప్రపంచం, భక్తి నేపథ్యం ఈ మూడు పార్శ్వాల మేళవింపు అద్భుతంగా కుదిరింది. ఈ కథ అనుకున్నప్పుడే థియేటర్లలో ప్రేక్షకుల్ని కదిలించేలా గాఢమైన ప్రభావం చూపించాలనుకున్నా. ఆ విషయంలో విజయం సాధించింది. రవితేజని కూడా ప్రేక్షకులు కొత్తగా చూడబోతున్నారని కథ రాసేటప్పుడే అర్థమైంది. ఆయన్ని ప్రేక్షకులు త్రినాథ్ పాత్రలోనే చూశారు. ఇలాంటి ఓ కథతో రవితేజని సంప్రదించి, ఆయనతో చేయడం నాకెంతో తృప్తినిచ్చింది. ఇంతమంది మహిళలు థియేటర్లకు తరలిరావడం నేనెప్పుడూ చూడలేదు.చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకూ మూడు తరాలు చూస్తూ ఆదరిస్తున్న సినిమా ఇది. ఇంతకుముందు నా పేరు వినిపించగానే 'నిన్ను కోరి', 'మజిలీ', 'ఖుషి' సినిమాల్ని గుర్తు చేసుకునేవారు. 'ఇరుముడి' తర్వాత శివ నిర్వాణ సినిమా ఎలా అయినా ఉండొచ్చనే అభిప్రాయాన్ని కలిగించింది. అలాంటి ప్రశంసలు ప్రేక్షకుల నుంచి రావడం ఎంతో కిక్కిచ్చింది" అన్నారు.నవీన్ ఎర్నేని మాట్లాడుతూ "ఇలాంటి విజయాలు కెరీర్‌లో ఎవరికైనా ఒకసారి లేదా రెండుసార్లు మాత్రమే వస్తాయి. ఈ విజయంపై మేమూ రవితేజ చాలా సంతోషంగా ఉన్నాం. దశాబ్దానికి ఒకసారే ఇలాంటి విజయం వస్తుంటుంది. ఈ సినిమా ప్రతి రోజూ ఆశ్చర్యం కలిగిస్తోంది. ఈమధ్య కాలంలో సినిమాలు రెండు మూడు వారాలు ఆడడమే ఎక్కువ అనే పరిస్థితి. ఈ సినిమా ట్రెండ్‌ని మార్చింది. ఈ నెల 10న ఓ భారీ వేడుకని నిర్వహిస్తున్నాం" అన్నారు.వై.రవిశంకర్ మాట్లాడుతూ "మా అంచనాల్ని మించి ఆదరణ పొందుతున్న చిత్రమిది. ఒక సినిమా బాగా ఆడిందంటే చిత్ర పరిశ్రమలోని ప్రతి సినిమాకీ ప్రయోజనం కలుగుతుంది. పరిశ్రమలో ఆరోగ్యకరమైన వాతావరణానికి కారణం అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకనిర్మాతలతోపాటు సినిమాలో కీలక పాత్ర పోషించిన నక్షత్ర పాల్గొన్నారు.

# పవన్ ప్రతి అడుగూ మేలు కోసమే: చిరంజీవి



ప్రతి క్షణం ప్రజలకు మేలు చేయాలనే తపన, బాధ్యతతో కూడిన సంకల్పం.. ఇవన్నీ చిన్నప్పటి నుంచే కల్యాణ్ బాబులో చూశానని అన్నారు అగ్రహీరో చిరంజీవి. తనను ఎన్నుకున్న పిఠాపురం ప్రజలకు, ఆయన కేవలం ప్రజా ప్రతినిధిగానే కాకుండా ఒక కుటుంబ సభ్యుడిలా అండగా నిలుస్తున్నారని చెప్పారు. బుధవారం పవన్ కల్యాణ్ పుట్టినరోజు. ఈ సందర్భంగా సామాజిక మాధ్యమాల వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఓ పోస్ట్ పెట్టారు చిరంజీవి. "కల్యాణ్.. తాను చేసే ప్రతి పనిలో పూర్తిగా నిమగ్నమవుతూ, తన ప్రతి అడుగూ పదిమందికి మేలు చేయాలనే తపనతో వేస్తాడు.మా కుటుంబంపై ఎంత ప్రేమ చూపిస్తాడో.. తనను నమ్మిన ప్రజలపైనా అంతే ప్రేమను చూపిస్తాడు. ఏపీ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత గ్రామాల అభివృద్ధి, గిరిజన ప్రాంతాల అభ్యున్నతి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల మౌలిక అవసరాల కల్పన కోసం అంకిత భావంతో పనిచేస్తూ.. పాలనలో తనదైన ముద్ర వేస్తున్నాడు. ఏళ్లుగా పరిష్కారం కాని ఎన్నో సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం, మారుమూల ప్రాంతాలకు కూడా అభివృద్ధిని తీసుకెళ్లడం చూస్తుంటే ఎంతో ఆనందంగా, గర్వంగా ఉంది. ప్రజల కష్టాలను తన కష్టాలుగా భావించే కల్యాణ్ బాబు.. ప్రతి అడుగులోనూ విజయం సాధించాలని కోరుకుంటున్నాన"ని తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.దీనిపై పవన్ స్పందిస్తూ...."మీ ప్రేమ, ఆప్యాయత, శుభాకాంక్షలకు నా ధన్యవాదాలు. నాపై మీకున్న నమ్మకం, చిన్నప్పటి నుంచి మీరు అందించిన మద్దతు నా జీవితంలో ఎంతో ప్రత్యేకమైనవి. తండ్రి స్థానంలో ఉండి నాకు మార్గనిర్దేశనం చేసిన మీరు.. నా జీవితంలో మొట్టమొదటి హీరో" అంటూ ఎక్స్ వేదికగా స్పందించారు పవన్.

# అప్సరసగా రాశీ సింగ్...

ఇంటర్నెట్ డెస్క్: అందాల అప్సరసగా అలరించేందుకు సిద్ధమయ్యారు నటి రాశీ సింగ్. 'రంభ ఊర్వశి మేనక' అంటూ అల్లరి నరేశ్‌తో కలిసి థియేటర్‌లలో సందడి చేసయనున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 4న విడుదల కానున్న నేపథ్యంలో రాశీ గురించి కొన్ని విషయాలు తెలుసుకుందాం.. ఛత్తీస్‌గఢ్‌లో జన్మించిన రాశీ సింగ్.. ఫ్యాషన్ రంగంలో రాణిస్తూనే దిల్లీ విశ్వవిద్యాలయంలో చదువు పూర్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లో జన్మించిన రాశీ సింగ్.. ఫ్యాషన్ రంగంలో రాణిస్తూనే దిల్లీ విశ్వవిద్యాలయంలో చదువు పూర్తి చేశారు.సినిమాల్లోకి రాకముందు ఎయిర్ హోస్టెస్‌గా ఉద్యోగం చేశారు. నటనపై ఆసక్తితో పరిశ్రమలోకి వచ్చారు. నటనపై ఆసక్తితో పరిశ్రమలోకి వచ్చారు.ఆది సాయికుమార్ సరసన 'శశి 'తో ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు.ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణె, అనుష్క శెట్టి, సమంత అంటే ఇష్టం. అల్లు అర్జున్‌కు జోడీగా నటించడం రాశి కల. రొమాంటిక్ కామెడీ జానర్ సినిమాలకు ప్రాధాన్యతనిస్తా.. కథ బాగుంటే సీనియర్ హీరోలకు జోడీగా అయినా చేస్తా'నన్నారు.తన పాత్రలతోనే ప్రేక్షకులు గుర్తుంచుకోవాలని. అందుకే స్క్రిప్ట్ బాగా చదివి.. సెలక్టివ్‌గా సినిమాలు చేస్తానని చెప్పారు.



# పెళ్లి తర్వాత మూడు నెలలు ఒకరినొకరం చూసుకోలేదు: రష్మిక



గాయం నుంచి కోలుకున్న రష్మిక తిరిగి వర్క్‌లో బిజీగా మారేందుకు సిద్ధమయ్యారు. తాజాగా తన గాయం గురించి రష్మిక మాట్లాడుతూ.. భర్త విజయ్ దేవరకొండతో సమయం గడిపేందుకే ఇలా అయిందని సరదాగా వ్యాఖ్యానించారు."పెళ్లయిన తర్వాత మూడు నెలల పాటు మేమిద్దరం ఒకరినొకరు చూసుకోలేదు. కేవలం ఫోన్‌లోనే మాట్లాడుకునేవాళ్లం. 'కాస్త విశ్రాంతి ఇద్దాం. నిన్ను ఇంట్లోనే ఉంచుతా' అని విశ్వమే ఇలా నాకు గాయం అయ్యేలా ప్లాన్ చేసిందేమో అనిపించింది. పెళ్లయ్యాక మేమిద్దరం కలిసి ఎక్కువ సమయం గడపడం ఇదే తొలిసారి. ఇది వినడానికి వింతగా అనిపించినా.. నాకు ఈ సమయం చాలా నచ్చింది. ఇద్దరం కలిసి ఇంట్లో ఆనందంగా గడిపాం. విజయ్‌కు ఎక్కువగా సీరియస్ డ్రామాలు, షోలు ఇష్టం. నాకేమో కే-డ్రామాలు (కొరియన్ డ్రామాలు) అంటే పిచ్చి. మేమిద్దరం రెండూ చూశాం. ఆయనకు కూడా కే-డ్రామాలు అలవాటు చేసేశా" అని రష్మిక సరదాగా చెప్పారు. విజయ్ తనను ఎప్పుడూ ఆటపట్టించేవాడని రష్మిక గుర్తుచేసుకున్నారు. 'మనం ఇలా ఎన్నో రోజులు గడపాలి. కానీ, ఎలాంటి గాయాలు లేకుండా' అంటూ జోక్స్ వేసేవాడని చెప్పారు. విశ్రాంతి తీసుకున్న రోజులు ఎప్పటికీ మంచి జ్ఞాపకాలుగా గుర్తుండిపోతాయని తెలిపారు.'మైసా' చిత్రీకరణ సమయంలో రష్మిక గాయపడ్డారు. షూటింగ్‌లో భాగంగా ఓ పాటకు డ్యాన్స్ చేస్తుండగా తుంటి భాగంలో బలమైన గాయమైంది. దీంతో కొన్ని వారాలు విశ్రాంతి తీసుకున్నారు. ముగింపు దశలో ఉన్న ఈ చిత్రాన్ని నవంబరు 27న పాన్ ఇండియా భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. ఇక పెళ్లి తర్వాత విజయ్ దేవరకొండ, రష్మిక కలిసి నటిస్తోన్న 'రణబాలి' అక్టోబర్ 16న విడుదల కానుంది.

# కీసర మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన..



**కీసర మండల్, మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కు వ్యతిరేకంగా కీసర మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నిరసన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 22ఏ పేరుతో ప్రజల భూములకు సంకెళ్లు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా యూరియా కొరత, రైతు సంక్షేమానికి తూట్లు పొడుస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో 22ఏ కు వ్యతిరేకంగా కీసర మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. 22ఏ ను రద్దు చేయాలని మల్లారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 3:**
ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భావన ఆధ్వర్యంలో చింతరాజుపల్లి సచివాలయ పరిధి లోని పత్రపల్లె గ్రామంలో గురువారం కీటక జనిత వ్యాధుల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.ప్రతి ఇంటికి తిరిగి లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగినది.

వైద్యశిబిరం నిర్వహించడం జరిగినది.వైద్యాధికారి డాక్టర్ భావన మాట్లాడుతూ జ్వరము వచ్చిన వెంటనే వైద్యాధికారి సమక్షంలొ రక్తపరీక్షలు మరియు చికిత్స నియమావళి పాటించాలని తెలియపరిచారు.అదనపు జిల్లా మలేరియా అధికారి జి. వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రతిఒక్కరుదోమతేరలలోనేనిద్రించాలని తెలియపరిచారు.

సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు శివశంకర్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి,సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య, సిహెచ్ఓ ఈశ్వరి, స్త్రీ ఆరోగ్య కార్యకర్త కారిమున్నిస, ఆశా కార్యకర్త మల్లీశ్వరి పాల్గొన్నారు.

# కీటక జనిత వ్యాధుల గురించి ప్రజలకు అవగాహన





**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 3:**
ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ భావన ఆధ్వర్యంలో చింతరాజుపల్లి సచివాలయ పరిధి లోని పత్రపల్లె గ్రామంలో గురువారం కీటక జనిత వ్యాధుల గురించి గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగినది.ప్రతి ఇంటికి తిరిగి లార్వా సర్వే మరియు ఫీవర్ సర్వే నిర్వహించడం జరిగినది.

వైద్యశిబిరం నిర్వహించడం జరిగినది.వైద్యాధికారి డాక్టర్ భావన మాట్లాడుతూ జ్వరము వచ్చిన వెంటనే వైద్యాధికారి సమక్షంలొ రక్తపరీక్షలు మరియు చికిత్స నియమావళి పాటించాలని తెలియపరిచారు.

**అదనపు జిల్లా మలేరియా అధికారి జి. వెంకటరెడ్డి మాట్లాడుతూ**
ప్రతి ఒక్కరూ దోమతేరలలోనే నిద్రించాలని తెలియపరిచారు.

సిద్ధవటం సబ్ యూనిట్ ఆఫీసర్ ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలియపరిచారు.

ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారులు శివశంకర్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి,సూపర్ వైజర్ భాస్కర్ రెడ్డి,మగ ఆరోగ్య కార్యకర్త వెంకట సుబ్బయ్య, సిహెచ్ఓ ఈశ్వరి, స్త్రీ ఆరోగ్య కార్యకర్త కారిమున్నిస, ఆశా కార్యకర్త మల్లీశ్వరి పాల్గొన్నారు.

## ల్యాంకో భవనాల్లో సంగం ఐటీఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు

## అసంపూర్తి భవనాలను పూర్తి చేసి అన్ని మౌలిక వసతులు కల్పిస్తాం: కలెక్టర్ హిమాన్షు శుక్ల





**సంగం, సెప్టెంబర్ 3: జనసముద్రం జిల్లా ప్రతినిధి**
సంగం మండలం తరుణవాయి గ్రామ సమీపంలోని లాంకో కంపెనీకి చెందిన భవనాలను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులతో కలిసి పరిశీలించారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనల మేరకు ప్రస్తుతం ఆత్మకూరులోని పాలిటెక్నిక్ కళాశాలలో తాత్కాలికంగా నిర్వహిస్తున్న సంగం ఐటీఐ కళాశాలను ఈ భవనాల్లోకి తరలించే అవకాశాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా అసంపూర్తిగా ఉన్న భవనాలను అన్ని మౌలిక వసతులతో పూర్తి చేసి, ఆత్మకూరులో తాత్కాలికంగా నిర్వహిస్తున్న ఐటీఐ కళాశాలను తరుణవాయి సమీపంలోని ఈ భవనాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావడానికి అవసరమైన నిర్మాణ పనులతో పాటు విద్యుత్, నీరు, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు సుమారు రూ.8 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.

మొత్తం భవనాల అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చే ప్రక్రియను చేపడుతూ, మొదటి దశలో ఒక భవనాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రభుత్వ నిధులతో పాటు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ( సి ఎస్ ఆర్ ) నిధులను కూడా వినియోగించుకుని భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి, విద్యార్థులకు మెరుగైన వసతులతో ఐటీఐ కళాశాలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

భవనాల ప్రస్తుత పరిస్థితి, చేపట్టాల్సిన నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు. ప్రస్తుతం ఐటిఐ కళాశాలలో 120 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, 11 మంది అధ్యాపకులు ఉన్నట్లు చెప్పారు.ఐటీఐ కళాశాలను శాశ్వత భవనాల్లోకి తరలించడం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా, శిక్షణ వసతులు అందుబాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీవో పావని, ఇంజనీరింగ్ అధికారులు, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్, సిబ్బంది ఉన్నారు.

# నూతన సీఐ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రైతు రక్షణ సమితి ప్రతినిధులు

## రైతుల సమస్యల పరిష్కారానికి పోలీసుల సహకారం అందించాలి: హింగే భాస్కర్

**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 3,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి సర్కిల్‌కు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను రైతు రక్షణ సమితి హనుమకొండ, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి నూతన సీఐకు అభినందనలు తెలిపారు.

అనంతరం ఎల్కతుర్తి మండలంలోని రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను సీఐ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రైతులకు సంబంధించిన భూ వివాదాలు, పొలం దారులు, సాగునీరు, వ్యవసాయ పనులకు సంబంధించిన సమస్యలు తదితర అంశాలపై రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నసందర్భాల్లో సంబంధిత అధికారులు, పోలీసులసమన్వయంతోసమస్యలను ఎప్పటికప్పుడు



త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని హింగే భాస్కర్ కోరారు.రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను సానుకూలంగా విని, చట్టపరమైన పరిధిలో తగిన న్యాయం జరిగేలా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న వివాదాలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందస్తుగా స్పందించి ఇరువర్గాలకు అవగాహన కల్పించాలని కోరారు.

**ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ మాట్లాడుతూ**
ప్రజలు తమకు ఏదైనా సమస్య ఉన్నప్పుడు నిరభ్యంతరంగా వచ్చి తనను కలిసి వివరించాలని సూచించారు.

ప్రజలకు, ముఖ్యంగా రైతులకు అవసరమైన సందర్భాల్లో పోలీసుల సహకారం అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. సమస్యలను చట్టపరంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ప్రజలు పోలీసులపై నమ్మకంతో తమ సమస్యలను తెలియజేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సీఐ శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా ముఖ్య సలహాదారు సుకినే సుధాకర్ రావు, ఎల్కతుర్తి మండల అధ్యక్షుడు కొక్కు తిరుపతి, ప్రధాన కార్యదర్శి కోదాటి మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికులైన చంద్రబాబు కు, జగన్ కు మధ్య తేడా అదే..! పోలవరం నీటి విడుదలపై జూలకంటి స్పందన.!

**జన సముద్రం న్యూస్ ,,సెప్టెంబర్ 03**
**పల్నాడు జిల్లా ప్రతినిధి**
అసెంబ్లీలో.., పలు వేదికలపై ఆనాడు వైసీపీ నోటిపారుదల మంత్రులు తొడలు చరుచుకుంటూ పేల్చిన డైలాగులు, ప్రగల్బాలు కేవలం కాగితాలకే పరిమితం అయ్యాయని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి విమర్శించారు.

అనుకున్న సమయానికి ముందుగానే పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తి చేసి, ఉత్తరాంధ్రకు సాగు, తాగు, పరిశ్రమలకు నీరు విడుదల చేయడం పట్ల కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థత మరోసారి నిరూపితమైందని ఎమ్మెల్యే జూలకంటి గురువారం మీడియాకు తెలిపారు. అధికారంలోకి వచ్చినాటి నంది అక్షర క్రమంలోనే కాదు అభివృద్ధిలోనూ ఏపీని దేశంలోనే ముందు వరసలో చంద్రబాబు



నిలపెడుతున్నారని కొనియాడారు. దాదాపు 72 శాతం పనులు పూర్తి చేసిన పోలవరాన్ని ఐదేళ్ల అధికారంలో కేవలం 10 శాతం పనులు కూడా పూర్తి చేయకుండా జగన్ నిర్లక్ష్యం వహించారని దుయ్యపట్టారు. రెండేళ్ల పాలనలోనే పోలవరం 89 శాతం పనులను పూర్తి చేసుకుని, ఉత్తరాంధ్రకు ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విడుదల చేయడం ఒక చరిత్ర అని ప్రశంసించారు.

తూర్పుగోదావరి, కాకినాడ, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, విశాఖ పట్నంలోని దాదాపు 4 లక్షల ఎకరాల పచ్చని పొలాలకు గోదరమ్మ ఎర్రటినీరు ప్రవహింప చేయడంలో దార్శనికులనైనా చంద్రబాబు, సైనికుడైనా నిమ్మల రామానాయుడు కృషి అమోఘమని వివరించారు. రూ.4 వేల 192 కోట్లతో నిర్మించిన ఎడమ కాలువ సాగునీటికే కాకుండా దాదాపు 10 లక్షల మందికి తాగునీరు కూడా అందించడం గొప్పవిషయమన్నారు. బహుళార్థక సాదక ప్రాజెక్ట్ అయిన పోలవరం ఎడమ కాలువకు నీళ్లు అందించడం చూసిన ప్రజలుదార్శనికులైనచంద్రబాబుకు.., విధ్వంసాలతో పునాదులు వేసుకున్న జగన్ అనే దరిద్రుడికి మధ్య ఉన్నతేడా అదేనని విమర్శిస్తున్నారని చెప్పుకొచ్చారు.

# కీసర మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ పార్టీ నాయకుల నిరసన.

**కీసర డివిజన్ 1,మేడ్చల్ జిల్లా,**
**జనసముద్రం న్యూస్. ఎస్. బాలకృష్ణ రెడ్డీ :**
కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గం కీసర తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని 'రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్', 'వద్దురా నాయనా కాంగ్రెస్ పాలన' అంటూ నినాదాలు చేశారు.

మల్లారెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్లి ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దితే, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని పూర్తిస్థాయిలో అమలు





చేయలేదని ఆరోపించారు.


కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి 77 సార్లు ఢిల్లీకి వెళ్లారని మల్లారెడ్డి పేర్కొన్నారు. 22ఏ అంశంతో రాష్ట్రంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రస్తుతప్రభుత్వ పాలనతో ప్రజలు విసిగిపోయారని, అందుకే మళ్లీ కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేష్, మాజీ ఛైర్పర్సన్ ప్రణిత శ్రీకాంత్ గౌడ్, పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సాయినాథ్, ప్రభాకర్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండలం మున్సిపాలిటీ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, శ్రీధర్, తిరుపతి రెడ్డి,మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు, మోర రవి కుమార్,మాజీ కోప్షన్ మెంబెర్ చిత్తర్ల రమేష్ గౌడ్, భాను శర్మ, బాలరాజ్, గణేష్, మహేష్, మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల ముసాయిదా జాబితాపై ప్రజలకు అవగాహన కల్పించిన... శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి





**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 03,**

ఏలూరు జిల్లా, పోలవరం నియోజకవర్గం
చేగొండపల్లి పంచాయతీ గ్రామంలో ప్రత్యేక అధికారి సూర్యనారాయణఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా ప్రాధికార డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి పౌరుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అదే విధంగా జాబితాలో పేర్లు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సరిచేసుకోవాలని తెలిపారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తమ పేర్లు ఓటర్ల జాబితాలో నమోదయ్యాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఆమె సూచించారు.

మరణించిన వారు, శాశ్వతంగా వేరే ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లు వంటి వివరాలపై కూడా ప్రజలు అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించుకోవాలని కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. ఓటర్ల జాబితా పారదర్శకంగా, తప్పులు లేకుండా ఉండేందుకు అధికారులు చేస్తున్న కృషికి ప్రజలు సహకరించాలని కోరారు.గ్రామంలో ప్రజలకు సంబంధించిన సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై కూడా గ్రామసభలో చర్చించి, ప్రజల నుంచి అభిప్రాయాలు మరియు సూచనలు స్వీకరించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని ఆమె పిలుపునిచ్చారు.

## ముసాయిదా ఓటర్ల జాబితా కులాల వారి గా విడుదల, గ్రామసభలో ఓటర్లు సరి చూసుకునేందుకు వెసులుబాటు

## ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కోడె. రుక్మిణి, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ అడపా.రాంబాబు

**జనసముద్రం న్యూస్ కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, సెప్టెంబర్ 03,**
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని ముసాయిదా ఓటర్ల జాబితాను గ్రామ సభలో ఉంచడం ద్వారా ఓటర్లు తమ జాబితాను సరిచూసుకొని అభ్యంతరాలను గుర్తించి మరల దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి కోడే రుక్మిణి పేర్కొన్నారు పరింపూడి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన గ్రామసభలో ఎస్సీ, ఎస్టీ బీసీ ముసాయిదా ఓటర్ లిస్టులను వార్డుల వారీగా విడుదల చేయడం జరిగింది అని గ్రామ రెవెన్యూ ఆఫీసర్ అడపా రాంబాబు తెలియజేశారు గ్రామంలోని వాటర్ లో వార్డుల వారీగా తమ కులాలను సరిపోల్చుకొని ఏమైనా అభ్యంతరాలు ఉన్నాయెడల మరలా దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వీఆర్వో రాంబాబు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించడంతో పాటుగా గ్రామంలోని టామ్ టామ్ ద్వారా సమాచారం అందించినట్లు రాంబాబు తెలియజేశారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పోలవరం అసెంబ్లీ నియోజకవర్గం బి ఎల్ ఎ 1 చిటికిన రమేష్ రాజకీయ పార్టీల నాయకులతోపాటుగా బిఎల్ఎ 2 లు మరియు బిఎల్వోలు సచివాలయ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు 1098 . 112 టోల్ ఫ్రీ నెంబర్లు పై అవగాహన కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ సెప్టెంబర్ 3.**

శిశు సంక్షేమ మరియు సాధికారత కార్యాలయం జిల్లా బాలల పరిరక్షణ విభాగం లోని చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది ఆధ్వర్యంలో స్థానిక లక్కిరెడ్డిపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల మరియు అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికలు లక్కిరెడ్డిపల్లి విద్యార్థులకు 1098 .112 టోల్ ఫ్రీ నెంబర్ల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది

ఈ కార్యక్రమంలో ముందుగా చైల్డ్ హెల్ప్ లైన్ సూపర్వైజర్ శ్రీమతి నజీర వర్కర్ పుష్పలత మాట్లాడినారు నేటి బాల బాలికల రక్షణ పరమైన చర్యలకు 1098కు సమాచారం ఇవ్వాల్సిందిగా తెలిపారు అదేవిధంగా జిల్లాలో బాలవివాహాలను అరికట్టాలని తెలిపారు

0 టు 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకి ఎటువంటి ఇబ్బందులు ఉన్న సమాచారం ఇవ్వాల్సిందిగా చెప్పడం జరిగింది అలాగే పుష్పలత మాట్లాడుతూ అవగాహన పిల్లలకు తల్లిదండ్రులు లేనివారు ఎవరైనా ఉంటే దత్త



అప్లై చేసుకోవచ్చు తల్లిదండ్రులు లేని పిల్లలకి స్కాలర్షిప్ గురించి వివరించారు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు సేవలు మరియు సహాయ మార్గాలు వివరించారు అలాగే ఫోక్సో యాక్ట్ సంబంధించి వివరించారు

ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 5న జిల్లాకు రాకజిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల

**నెల్లూరు, సెప్టెంబరు 3 : జనసముద్రం జిల్లా ప్రతినిధి**

భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు ఈ నెల 5వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

సెప్టెంబరు 5వ తేదీ (శనివారం) ఉదయం 5.55 గంటలకు విశాఖపట్నం రైల్వే స్టేషన్ నుంచి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి, సాయంత్రం 5.02 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారు. అనంతరం వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌కు చేరుకుని అక్కడ రాత్రి బస చేస్తారు.

సెప్టెంబరు 6వ తేదీ (ఆదివారం) స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలంలోనే ఉంటారు. సెప్టెంబరు 7వ తేదీ (సోమవారం) స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలంలో నిర్వహించే సిల్వర్ జూబ్లీ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం స్వర్ణభారత్ ట్రస్ట్‌లో రాత్రి బస చేస్తారు.

సెప్టెంబరు 8వ తేదీ (మంగళవారం), సెప్టెంబరు 9వ తేదీ (బుధవారం) స్వర్ణభారత్ ట్రస్ట్, వెంకటాచలంలోనే రాత్రి బస చేస్తారు.

సెప్టెంబరు 10వ తేదీ (గురువారం) ఉదయం 8.42 గంటలకు నెల్లూరు రైల్వే స్టేషన్ నుంచి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరి, ఉదయం 11.08 గంటలకు తెనాలి రైల్వే స్టేషన్‌కు చేరుకుంటారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శ్రీ సాయి భారతి పాఠశాలలో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**ఒంటిమిట్ట జనసముద్రం న్యూస్, సెప్టెంబర్ 3 :**

ఒంటిమిట్ట శ్రీ సాయి భారతి ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో సందడి చేస్తూ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ఆవరణలో ఆధ్యాత్మిక, భక్తిభావ వాతావరణం నెలకొంది.

శ్రీకృష్ణుని వేషధారణలో విద్యార్థులు, గోపికల వేషధారణలో విద్యార్థినులు అందరినీ ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణుని భక్తిగీతాలకు విద్యార్థులు ఆడి పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచి అలరించింది. చిన్నారుల వేషధారణలు, నృత్యాలు, భక్తిగీతాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

**శ్రీకృష్ణుడు ధర్మాన్ని, సత్యాన్ని, మానవతా విలువలను బోధించిన మహనీయుడు: కరస్పాండెంట్ రామ తులసి**

కరస్పాండెంట్ రామ తులసి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు కేవలం దైవస్వరూపుడు మాత్రమే కాకుండా ధర్మాన్ని, సత్యాన్ని, మానవతా విలువలను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని అన్నారు. భగవద్గీత ద్వారా మానవాళికి అందించిన సందేశం నేటికీ ఎంతో ప్రేరణనిస్తోందని తెలిపారు. విద్యార్థులు శ్రీకృష్ణుని జీవితంలోని మంచితనం, ధైర్యం, కర్తవ్యనిష్ఠ, స్నేహభావం వంటి గొప్ప లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.

**శ్రీకృష్ణుని ఆదర్శాలను విద్యార్థులు జీవితంలో పాటించాలి: ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య**

ప్రధానోపాధ్యాయుడు సుబ్బరామయ్య మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితం విద్యార్థులకు ఎన్నో గొప్ప పాఠాలను అందిస్తుందని అన్నారు. కష్టాలు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగడం, తన కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వర్తించడం, సత్యం మరియు ధర్మం వైపు నిలబడడం వంటి విలువలను ప్రతి విద్యార్థి అలవర్చుకోవాలని సూచించారు. విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విలువలను తెలుసుకోవడం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.

విద్యార్థుల ఉత్సాహభరిత ప్రదర్శనలు, భక్తిగీతాలు, కోలాటం, శ్రీకృష్ణుడుగోపికల వేషధారణలతో శ్రీకృష్ణాష్టమి వేడుకలు పాఠశాలలో కన్నుల పండువగా, ఘనంగా జరిగాయి. ఇది కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సురేష్, పద్మ, రాజా, నాయక్ ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# చింతలపూడి మండల కాపు సంక్షేమ సంఘం అధ్యక్షునిగా కోలా వెంకటేశ్వర రావు (వెంకన్న) ఏకగ్రీవ ఎన్నిక





**జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 03**

చింతలపూడి మండలం కాపు సంఘం సమావేశం కాంతం పాలెం రోడ్డు లోని శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం నందు జిల్లా అధ్యక్షులు చిన్నమల్లి వెంకట రాయుడు, చింతలపూడి నియోజకవర్గ కాపు నాయకులు బొడ్డు వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో చింతలపూడి మండలం కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా అందరి ఏక తీర్మానంతో కాంతం పాలెం గ్రామానికి చెందిన కాపు నాయకుడు కోల వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు ప్రధాన కార్యదర్శిగా వనమాల శ్రీనివాసరావు, ట్రెజరర్ గా ఊస సుబ్బారావు లను ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా చిన్నమిల్లి వెంకటరాయుడు మాట్లాడుతూ కాపులందరూ కలిసిమెలిసి ఉంటూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని కాపులు అందరూ కూడా ప్రతి ఒక్కరికి సాయం చేసే మనస్తత్వం కలిగి ప్రతి పార్టీలోఉండి ఆ పార్టీలను ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు ఎవరు ఏ పార్టీలో ఉన్నా కులానికి వచ్చేసరికి ప్రతి ఒక్కరూ పార్టీలను పక్కనపెట్టి ఒకరికొకరు సాయం చేసుకోవాలని మన కులాన్ని ముందుకు తీసుకువెళ్తూ పక్క కులాలని గౌరవిస్తూ ఉండాలని అందరి సహకారంతో ముందుకు సాగాలని తెలియజేశారు

ఈ కార్యక్రమంలో చింతలపూడి కాపు సంఘ గౌరవ సలహాదారులు కొత్త పూడి శేషగిరిరావు, గౌరవ అధ్యక్షులు తోట శివ నాగరాజు (నాని), పట్టణ ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాస్ (చిన్ని) కాపు నాయకులు గంటా నాగభూషణం, తోట పూర్ణ, కృష్ణమోహన్, శ్రీను, శంకర్, మండల కాపు నాయకులు పాల్గొన్నారు

# నెల్లూరు జిల్లా కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ అధికారి ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్‌డైవర్షన్ పాలిటిక్స్ కి కేరాఫ్ అడ్రస్ వైస్సార్ కాంగ్రెస్ ఉరఫ్ గొడ్డలి పార్టీ

**నెల్లూరు, సెప్టెంబర్ 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి**

ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉంది ప్రజలు కూటమి ప్రభుత్వంపై నమ్మకంగా ఉన్నారు కావున రాబోయేటువంటి స్థానిక సంస్థల ఎన్నికలలో పూర్తిస్థాయిలో తెలుగుదేశం పార్టీ కైవసం చేస్తున్నందున అందుకు వైఎస్సార్ కాంగ్రెస్ ఉరఫ్ గొడ్డలి పార్టీ డైవర్షన్ పాలిటీస్కు తెరలైపోయింది

ఆధారాలు లేని విమర్శలు చేస్తున్న మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ పై తీవ్రంగా ఖండించిన పఠాన్ సాబీర్ ఖాన్ గత ప్రభుత్వ హయాంలో 2019 .24 మధ్యలో అనిల్ కుమార్ యాదవ్ కి ఇచ్చిన ఇరిగేషన్ శాఖ అని వదిలేసి సకల శాఖ మంత్రిగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి కి నెల్లూరు జిల్లాలో మైనింగ్ చేస్తున్న వాళ్ళని బెదిరించి "జా టాక్స్ అంటే అనిల్ టాక్స్ గుంజి సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డికి ముడుపులు ఇచ్చినది నువ్వు కాదా అనిల్ కుమార్ యాదవ్ అని విమర్శించారు

గత ప్రభుత్వ హయాంలో అనిల్ కుమార్ యాదవ్ మంత్రిగా ఉండి నువ్వు చేసినది అక్రమాలు దౌర్జన్యాలు బెదిరింపులకు పాల్పడటం విమర్శించిన వాళ్ళని కొట్టడం కేసులు పెట్టడం జైలకు పంపించడం నీకు అనుకూలంగా లేని వాళ్ళ ఇల్లులు కూల్చడం తప్ప నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పు అని అన్నారు



పైగా నువ్వు చేసే తప్పుడు ఆరో ఆరోపణలకు బదులుగా సమాధానం ఇవ్వడం కోసం మీ పార్టీలో ఉన్న మైనార్టీలను ఎస్సీలను చెప్పి తెలుగుదేశం వాళ్లను తిట్టించి వాళ్ళని బలి పశువులు చేస్తున్నావు అని అన్నారు మొదటినుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీలను ఎస్సీ ఎస్టీలను బీసీలను బలి పశువులను చేసే పార్టీ వైసీపీ అని అన్నారు

నువ్వు చెన్నైలో విల్లా కట్టుకొని ఉన్నావు కదా తమిళనాడు రాష్ట్రంలో అనిల్ అనే పదానికి ఒక అర్థం ఉంది ముందు అది తెలుసుకో తమిళనాడులో అనిల్ ని ఉడతా అని పిలుస్తారు మా నాయకులపై చేసే విమర్శలు ఉడుత బెదిరింపు లాంటిది ఇక్కడ ఎవరు వాటికి భయపడరు అని అన్నారు

నెల్లూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి ఎంపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు జిల్లా పార్టీ అధ్యక్షులు అందరూ కలిసికట్టుగా ఉన్నారు. మీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో లాగా అంతర్గత కలహాలు లేవు అందులో నీకు జిల్లాలో ఎంట్రీ ఏ లేదు నెల్లూరు రూరల్ లో వెళ్తే విజయ్ కుమార్ రెడ్డి ఒప్పుకోరూ సిటీ లో వెళ్తే చంద్రశేఖర్ రెడ్డి ఒప్పుకోరు నెల్లూరు జిల్లాకు వస్తే కాకాని గోవర్ధన్ రెడ్డి ఒప్పుకోరూ ఇవన్నీ వదిలేసి పెన్నా దాటి ఒక మాజీ మంత్రి మనిషి చూస్తే పర్సనాలిటీ నోరు చూస్తే మున్సిపాలిటీ అని పిలవబడే ప్రసన్నకుమార్ రెడ్డి చెంత చేరావు అని అన్నారు

ఈ నెల్లూరు జిల్లాలో ఒక మహిళ జీవిత కాలం అనేక కష్టాలు ఎదుర్కొని కోవూరు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ప్రసన్న కుమార్ రెడ్డిని చిత్తుచిత్తుగా తుక్కుతుక్కుగా ఓడించిన నీకు సిగ్గు రాలేదు ప్రసన్ కుమార్ రెడ్డి ఆ మెజారిటీని చూసి నీకు మైండ్ దొబ్బి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడుతున్నావ్ అని అన్నారు.

ఈ జిల్లాలో ఎంట్రీ లేని అనిల్ కుమార్ యాదవ్ కి ఏదో ఒక సందర్భంలో రావడం ఏదో ఒక అలిగేషన్ లేపి ఆధారాలు లేని ఆరోపణలు చేయడంతో మీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తలలు పట్టుకునే పరిస్థితుల్లో దిగజారిన అనిల్ కుమార్ యాదవ్ అని అన్నారు.

# డాక్టర్. కంభం మాణిక్య కుమారికి "వృక్ష మిత్ర అవార్డు"

**జనసముద్రం న్యూస్, జ్ఞానపురం,విశాఖపట్నం ,సెప్టెంబర్ 3-9-2026, విశాఖపట్నం**

పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమాలు, వాతావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాల్లో విశేష కృషి చేసినందుకు సెయింట్ జోసెఫ్స్ మహిళా కళాశాల, విశాఖపట్నం వృక్షశాస్త్ర విభాగాధిపతి డా. కంభం మాణిక్య కుమారికి శ్రీ కన్నం శ్రీనివాసరావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ వద్ద, బా – బాపు సంఘం లో ప్రతిష్ఠాత్మకమైన "వృక్ష మిత్ర అవార్డు2026" ప్రదానం చేశారు.

ఈ అవార్డును ముఖ్య అతిథి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ బాలమోహన్ దాస్, ఆంధ్ర విశ్వవిద్యాలయం పర్యావరణ శాస్త్ర విభాగం మాజీ ఆచార్యులు ప్రొఫెసర్ ఈ. యు. బి. రెడ్డి చేతుల మీదుగా డా. మాణిక్య కుమారి అందుకున్నారు. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. వి. రమణారావు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ టీటీడీ ఛైర్మన్ శ్రీ పప్పుల చలపతి, బా – బాపు సంఘం అధ్యక్షురాలు శ్రీమతి పి. అంతర్వేది ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.



డా. మాణిక్య కుమారి వివిధ స్వచ్ఛంద సంస్థలు, సంస్థలతో కలిసి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డి జిలు) సాధనకు కృషి చేస్తున్నారు. ఆమె ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జీవ వైవిధ్య మండలితో కలిసి విశాఖపట్నం జిల్లాలోని 60 గ్రామాల్లో పీపుల్స్ బయోడైవర్సిటీ రిజిస్టర్ల పరిశీలన, ధృవీకరణ మరియు నవీకరణ కార్యక్రమాలను చేపట్టారు.

పర్యావరణ పరిరక్షణలో ఆమె చేసిన విశేష కృషిలో సెయింట్ జోసెఫ్స్ మహిళా కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు ఒక గంటలో 11,91,000 విత్తన బంతులను తయారు చేసి, 2025 జూలైలో రెండు ప్రపంచ రికార్డులు నెలకొల్పిన ఘనత ముఖ్యమైనది. ఈ కార్యక్రమంలో డా. మాణిక్య కుమారి కీలకంగా పాల్గొన్నారు. అంతేకాకుండా అటవీ శాఖకు చెందిన డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్లు, రేంజ్ అధికారులు, వనసైనికులకు విత్తన బంతుల తయారీ, వాటి వ్యాప్తి విధానాలపై శిక్షణ అందించారు.

విశాఖపట్నంలో అర్బన్ బయోడైవర్సిటీ (నగర జీవ వైవిధ్యం) పరిరక్షణకు సంబంధించి ఎఫ్ ఆర్ సీసీఈ తో కలిసి ఆమె పలు కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే "సేవ్ ఎర్త్" కార్యక్రమంలో ఆమె అందించిన సేవలకు చిన్న జీయర్ స్వామి నుండి ప్రశంసలు అందుకున్నారు. సముద్ర, తీర ప్రాంత జీవ వైవిధ్య పరిరక్షణతో పాటు ప్లాస్టిక్ కాలుష్య నివారణ కోసం డా. మాణిక్య కుమారి ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాలు నిర్వహించి, విద్యార్థులు మరియు ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, కాలుష్య నియంత్రణ, ప్లాస్టిక్ నిర్మూలన మరియు వాతావరణ పరిరక్షణ కోసం ఆమె చేస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక "వృక్ష మిత్ర అవార్డు2026" లభించింది.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ పి. డి., కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు డా. మాణిక్య కుమారిని అభినందించి, పర్యావరణ పరిరక్షణకు ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను ప్రశంసించారు

# ఒంటిమిట్టలో రూ.17 కోట్లతో 100 గదుల నిర్మాణం

## కళ్యాణ వేదిక సమీపంలో మూడు అంతస్తుల భవనం.. భూమిపూజ చేసిన గుత్తేదారులు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, సెప్టెంబరు 3:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయానికి వచ్చే భక్తులకు మరింత మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు టీటీడీ ఆధ్వర్యంలో భారీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఒంటిమిట్ట కళ్యాణ వేదిక సమీపంలో సుమారు రూ.17 కోట్ల అంచనా వ్యయంతో మూడు అంతస్తుల భవనాన్ని నిర్మించనున్నారు. ఇందులో మొత్తం 100 గదులను ఏర్పాటు చేయనున్నారు.

ఈ నిర్మాణ పనులకు సంబంధించి గురువారం కాంట్రాక్టర్లు జగన్మోహన్ రాజు, రాజశేఖర్ రెడ్డిలు భూమిపూజ నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలను నిర్వహించిన అనంతరం నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. టీటీడీ ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ నిర్మాణం పూర్తయితే ఒంటిమిట్టకు వచ్చే భక్తులకు వసతి పరంగా ఎంతో ప్రయోజనం కలగనుంది.

భక్తులకు మెరుగైన వసతి ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయానికి నిత్యం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యంగాశ్రీరామనవమిబ్రహ్మోత్సవాలు,సీతారాముల కల్యాణోత్సవం వంటి ముఖ్యమైన సందర్భాల్లో



భక్తుల రద్దీ గణనీయంగా పెరుగుతుంది. దీంతో ఆలయానికి వచ్చే భక్తులకు వసతి కల్పించడం కొంత ఇబ్బందికరంగా మారుతున్న పరిస్థితుల్లో టీటీడీ 100 గదులతో కూడిన వసతి భవనాన్ని నిర్మించేందుకు చర్యలు చేపట్టింది.

మూడు అంతస్తులతో నిర్మించనున్న ఈ భవనంలో 100 గదులు అందుబాటులోకి రానుండటంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు వసతి సమస్య కొంతవరకు పరిష్కారం కానుంది. ఆలయానికి సమీపంలోనే ఈ వసతి సదుపాయం ఉండటంతో భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉంటుందని భావిస్తున్నారు.

నాణ్యతతో నిర్మాణం టీటీడీ కాంట్రాక్ట్‌లో పేర్కొన్న నిబంధనలు,నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులను చేపడతామని కాంట్రాక్టర్లు జగన్మోహన్ రాజు, రాజశేఖర్ రెడ్డిలు తెలిపారు. నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని చెప్పారు. టీటీడీ నిర్దేశించిన గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.

అభివృద్ధికి మరింత ఊతం

టీటీడీ ఆధ్వర్యంలో రూ.17 కోట్ల భారీ వ్యయంతో చేపడుతున్న ఈ వసతి భవన నిర్మాణం ఒంటిమిట్ట పుణ్యక్షేత్ర అభివృద్ధిలో మరో ముందడుగుగా స్థానికులు భావిస్తున్నారు.

ఇప్పటికే ఆలయ అభివృద్ధికి పలు చర్యలు చేపడుతున్న నేపథ్యంలో భక్తుల వసతి కోసం 100 గదులనిర్మాణంచేపట్టడంప్రాధాన్యతసంతరించుకుంది.నిర్మాణం పూర్తయి గదులు అందుబాటులోకి వస్తే ఒంటిమిట్టకు వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశంఉందనిస్థానికులుఅభిప్రాయపడుతున్నారు. దీంతో స్థానికంగా వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలు కూడా ఊపందుకునే అవకాశం ఉందని చెబుతున్నారు. టీటీడీ చేపట్టిన ఈ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయి భక్తులకు అందుబాటులోకి రావాలని స్థానికులు, భక్తులు ఆకాంక్షిస్తున్నారు.

# శ్లోక స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

- డాన్సులు, ఆటపాటలతో అలరించిన చిన్నారులు
- సందడిగా సాగిన ఉట్టి కొట్టే ఆట

**కుక్కునూరు, ది. 03.09.2026, జన సముద్రం ప్రతినిధి మణికంఠ**

కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని కుక్కునూరులోని శ్లోక స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, రాధ వేషధారణలో సందడి చేయగా, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు, ఆటపాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఉట్టి కొట్టే ఆట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.




విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పోటీపడగా, 9వ తరగతికి చెందిన సాయి ప్రణదీప్ ఉట్టి కొట్టే ఆటలో విజయం సాధించాడు. విజేతకు తన తండ్రి జ్ఞాపకార్థంగా మురళి సార్ రూ.516 నగదు బహుమతిని అందజేశారు. కృష్ణాష్టమి వేడుకల్లో శ్లోక స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది,పేరెంట్స్‌పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారుల ఉత్సాహభరితమైన ప్రదర్శనలు, సాంప్రదాయ ఆటలతో పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడంతో పాటు, పండుగల ప్రాముఖ్యతనుతెలియజేసేలాఇలాంటికార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# శ్రీ భారతి పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు.





జనసముద్రం న్యూస్ చింతలపూడి ప్రతినిధి సెప్టెంబర్ 03

ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభతో కళకళలాడింది.

వేడుకల్లో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల సంప్రదాయ వస్త్రధారణలో చిన్నారులు సందడి చేస్తూ అందరినీ ఆకట్టుకున్నారు.

అలాగే శ్రీకృష్ణుడి బాలలీలలను స్మరించుకుంటూ విద్యార్థులతో ప్రత్యేకంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టిని కొట్టేందుకు చిన్నారులు ఉత్సాహంగా పోటీపడుతూ కేరింతలతో సందడి చేశారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఉట్టి కొట్టే కార్యక్రమం వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను చిన్నారులకు తెలియజేయాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కృష్ణుడు, గోపికల వేషధారణలు, చిన్నారుల ఆటపాటలు, ఉట్టి కొట్టే కార్యక్రమంతో శ్రీ భారతి పబ్లిక్ స్కూల్లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా సాగాయి.

# మానవత్వం చాటిన మద్దిపాటి.. 2.55 లక్షల ఎల్ ఓ సి మంజూరు

జనసముద్రం న్యూస్

ఏలూరు జిల్లా సెప్టెంబర్ 3 ద్వారకాతిరుమల.

మరోసారి మానవత్వం చాటుకున్నారు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ద్వారకాతిరుమల మండలం ఐఎస్ రాఘవపురం గ్రామానికి చెందిన బిరుదుగడ్డ నాగశ్రీను, గౌతమి దంపతుల 9 నెలల కుమార్తె మేరీ గ్రేస్ గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేక ఇబ్బంది పడుతున్నారు.విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు వెంటనే స్పందించి, ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2,55,950/- లను ఎల్ ఓ సి ద్వారా మంజూరు చేయించారు. స్వయంగా ఆసుపత్రికి వెళ్లి ఆ పత్రాలను తల్లిదండ్రులకు అందజేసి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.తమ బిడ్డ ప్రాణాలను కాపాడేందుకు సహాయం చేసిన ఎమ్మెల్యేకు తాము జీవితాంతం రుణపడి ఉంటామని పాప తల్లిదండ్రులు ఆనందభాష్పాలతో తెలిపారు.



9 నెలల చిన్నారి వైద్యం కోసం రూ 2.55 ఎల్ ఓ సి మంజూరు పత్రాలను ఆసుపత్రిలో బాధిత కుటుంబానికి అందజేస్తున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

# అక్కమ్మ గారి నారాయణ జ్ఞాపకార్థం అన్నదానం




రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ సెప్టెంబర్ 03

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం గొబ్బరి వారి పల్లి గ్రామపంచాయతీ అక్కమ్మ గారి వెంకటసుబ్బయ్య గారి పెద్ద కుమారుడు అక్కమ్మ గారి నారాయణ జ్ఞాపకార్థం ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 03/09/2026 అద్భుతమైన ప్రత్యేకమైన అన్నదానం జరిపించి గొప్ప మానవత్వం చాటుకున్న గొబ్బిరి వారి పల్లె అక్కమ్మ గారి కుటుంబ సభ్యులు.

# కూటమి బలాన్ని చాటుదాం.. రేపు జరగబోయే పాదయాత్రను విజయవంతం చేద్దాం : లంకా సత్యనారాయణ

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా,

సెప్టెంబర్ 3 ద్వారకాతిరుమల

ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించనున్న గ్రామ స్వరాజ్యం – సర్వజన సమ్మేళన పాదయాత్ర'ను విజయవంతం చేయాలని మండల టీడీపీ అధ్యక్షుడు లంకా సత్యనారాయణ పిలుపునిచ్చారు.

నల్లజర్ల నుండి ప్రారంభమై ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వరకు ఈ పాదయాత్ర సాగనుంది.మారంపల్లి,రాజుపాలెం,పావులూరువారిగూడెం, తిరుమలపాలెం, గొల్లగూడెం, తిమ్మాపురం మీదుగా సాగే ఈ యాత్ర కూటమి ఐక్యతకు ప్రతీకగా నిలవనుందని అన్నారు.

ప్రతి గ్రామం నుండి కూటమి శ్రేణులు, ప్రజలు భారీగా తరలిరావాలని,మార్గమధ్యంలో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.




గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.



మండల టిడిపి అధ్యక్షులు లంకా సత్యనారాయణ.

# సెప్టెంబర్ 4, 2026న (శుక్రవారం) జరగాల్సిన పి జి అర్ ఎస్ కార్యక్రమం రద్దు



జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 3

అల్లూరి జిల్లా పాడేరు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సెప్టెంబర్ 4, 2026న (శుక్రవారం) ప్రభుత్వ సెలవు దినం కావడంతో, ఆ రోజు నిర్వహించాల్సిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి. జి. అర్. ఎస్ ) కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ శ్రీమతి టి. నిశాంతి, ఐ ఏ ఎస్ తెలిపారు.

సెప్టెంబర్ 4, 2026న (శుక్రవారం) పీజీర్స్, పీజీ అర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడదని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

ప్రజలు ఈ విషయాన్ని గమనించి, సెప్టెంబర్ 4న పీజీఅర్ ఎస్ కార్యక్రమం కోసం కార్యాలయాలకు రావద్దని, జిల్లా యంత్రాంగానికి సహకరించాలని ఆమె కోరారు.

తదుపరి, పి. జి. అర్ ఎస్ కార్యక్రమం నిర్వహించే తేదీని త్వరలో తెలియజేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు.




# ఎంపీ వేమిరెడ్డి పై మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ఘాటు వ్యాఖ్యలు

**- అక్రమ మైనింగ్ వ్యవహారం మాజీ మంత్రి అనిల్ సాక్షాదారాలతో బయట పెడితే సమాధానం చెప్పలేని ఎంపీ**

**- ఇంట్లో బాత్రూంలో నెల జీతం తీసుకునే వారితో సమావేశాలు**

**- దమ్ము ధైర్యం ఉంటే ఎంపీ నేరుగా సమాధానం చెప్పాలి**

**- అక్రమ మైనింగ్ లో అనిల్ కుమార్ యాదవ్ నేను, నువ్వు తేల్చుకుందాం.**

**- నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి**

**- మీ ఇంట్లో బాత్రూములు కడిగే వాళ్ళ చేత చెత్త కాగితాలు వేరుకునే వాళ్ల చేత ప్రెస్ మీట్ లు పెట్టిస్తున్నావు సిగ్గు లేదా వేమిరెడ్డి. ప్రసన్న**

**- దమ్ముంటే తేల్చుకుందాంరా ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ప్రసన్న.**

నెల్లూరు సెప్టెంబర్ 3, జన సముద్రం జిల్లా ప్రతినిధి.

నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పై కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వైయస్సార్ వర్ధంతి వేడుకల్లో భాగంగా కోవూరులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్రమ మైనింగ్ లో అవినీతిపై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ సాక్షాదారాలతో బయట పెట్టారని దానికి వేమిరెడ్డి సమాధానం చెప్పలేదన్నారు. ఈ విషయంలో సమాధానం చెప్పలేక తప్పించుకుని తిరుగుతూ ఇంట్లో బాత్రూములు కడిగే వాళ్ళ చేత నెలజీతగాలతో విలేకరుల సమావేశం పెట్టించడం సరికాదన్నారు. దమ్ము ధైర్యము మగతనం ఉంటే ఈ ఆరోపణలపై మాజీ మంత్రి అనిల్ కుమార్, నేను, మీరు తేల్చుకుందామని సవాల్ విసిరారు. ఇంకా ఈ విషయంపై ఈ వ్యవహారంపై మంత్రి అనిల్ వద్ద నాయకులు వద్ద చాలా సాక్షాదారాలు ఉన్నాయని హెచ్చరించారు. ఆయనకు అసలు రాజకీయ అనుభవం లేదని జగన్మోహన్ రెడ్డి రాజ్యసభకు ఎంపిక చేసి రాజకీయ భిక్ష పెట్టారన్నారు. కార్యక్రమంలో వైసిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి, సర్వేపల్లి పరిశీలకులు వీరి చలపతిరావు, మండల అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, జడ్పిటిసి కవరేగిరి శ్రీలత, ప్రసాద్, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# పేదలకు మెయిల్ క్రిష్ణారెడ్డి మెరుగైన సేవలు.








జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. సెప్టెంబర్.03.

మండలంలోని పేద కుటుంబాల వారికి మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల సేవలతో ఆర్థిక చేయూతను అందించి...వారి వారి రంగాల్లో ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేందుకు మెరుగైన సేవలను అందిస్తున్నారని ఆ సంస్థ పీ4 ప్రాజెక్ట్ మేనేజర్ బి.చింతయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ పి.రఘురామ్ పేర్కొన్నారు. పీ4(పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్‌షిప్) ప్రాజెక్టులో భాగంగా క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతుల ఆర్థికసాయంతో మండలంలోని వడ్లమన్నాడు చెందిన కారుమూరి విజయ్‌కుమార్‌కు రూ.54వేల జీవనోపాధి దేశీ పౌల్ట్రీ బ్రీడింగ్ యూనిట్‌ను అందజేశారు. అదే గ్రామానికి చెందిన కల్లూరి దళయ్యకు రూ.37వేల విలువైన సైడ్ వాల్స్ కవర్లు, తాళ్లు, దోమ తెరల తయారీ యూనిట్‌ను అందించారు. అలాగే శేరీ దగ్గుమిల్లికి చెందిన కొప్పుల రమాదేవికి రూ.70వేల విలువైన గేదెల యూనిట్‌ను అందజేశారు. పేద కుటుంబాలకు మెయిల్ క్రిష్ణారెడ్డి ఈ సేవలను అందించి ఆయా కుటుంబాలకు కొత్త జీవితాలను ప్రసాదిస్తున్నారని గ్రామస్తులు తెలిపారు.

# గ్రామ స్వరాజ్య సంకల్ప పాదయాత్ర ఏర్పాట్ల పరిశీలన

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా

సెప్టెంబర్ 3 ద్వారకాతిరుమల

గోపాలపురం నియోజకవర్గంలో శనివారం జరగనున్న శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు గ్రామ స్వరాజ్య సంకల్ప పాదయాత్ర ఏర్పాట్లను గోపాలపురం ఏఎంసి చైర్మన్ యద్దనపూడి బ్రహ్మ రాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ, గోపాలపురం నియోజకవర్గ నాయకులు పసుమర్తి రతీష్ పరిశీలించారు.

ఈ సందర్భంగా నాయకులు పాదయాత్ర సాగే రహదారులను క్షుణ్ణంగా పరిశీలించారు.



పాదయాత్ర ఏర్పాట్లును పరిశీలిస్తున్న ఏఎంసీ చైర్మన్ యద్దనపూడి బ్రహ్మరాజు, లంకా సత్యనారాయణ నాయకులు

అలాగే యాత్రలో పాల్గొనే నాయకులు, కార్యకర్తల కోసం మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. అనంతరం తిమ్మాపురంగ్రామంలో నిర్వహించనున్న నందమూరి తారకరామారావు విగ్రహావిష్కరణ ప్రదేశాన్ని, ద్వారకాతిరుమలలో జరగనున్న పాదయాత్ర ముగింపు సభ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు, నిర్వాహకులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ద్వారక తిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, తిరుమలం పాలెం సొసైటీ చైర్మన్ మాసిరెడ్డి హరిబాబు, మండల పార్టీ నాయకులు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, నాదెళ్ల వేణు, మొగతడకల ఓం ప్రకాష్, గోపాలపురం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పాతూరి సహృదయ, నాదెళ్ల వెంకటేశ్వరరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు ఏపూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు దశాబ్దాల ఎదురుచూపులకు తెర

**- సర్వేపల్లి కాలువకట్ట నిర్వాసితులకు శాశ్వత పట్టాలు**

**- 1,215 పేద కుటుంబాలకు ఊరట.**

**- ఆమోదం తెలిపిన క్యాబినెట్.**

**- నెల రోజుల్లోనే మాట నిలబెట్టుకున్న మంత్రి నారాయణ**

**- త్వరలో పట్టాల పంపిణీ పండుగ.**

**- కల సాకారం చేసిన సీఎం చంద్రబాబు,మంత్రి నారాయణ చిత్రపటాలకు పాలాభిషేకం.**



నెల్లూరు: సెప్టెంబర్ 3, జనసముద్రం జిల్లా ప్రతినిధి.

ఆరు దశాబ్దాలుగా వెంటాడుతున్న భయం, అనిశ్చితి, కన్నీళ్లకు ఇక తెరపడనుంది. సర్వేపల్లి కాలువకట్టపై నివసిస్తున్న నిర్వాసితుల 60 ఏళ్ల సమస్యకు కూటమి ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపింది. 1,215 పేద కుటుంబాలకు శాశ్వత ఇంటి పట్టాలు మంజూరు చేసేందుకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో కాలువకట్టపై సంబరాలు అంబరాన్నంటాయి.

పట్టాలు ఇప్పిస్తానని నెల రోజుల క్రితం హామీ ఇచ్చిన రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు.సంకల్పం గట్టిదైతే సాధించలేనిది ఏదీ లేదని మరోసారి నిరూపించారు.మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను సమన్వయ పరిచి అధికారిక ప్రక్రియను వేగవంతం చేసి క్యాబినెట్ ఆమోదం సాధించారు. త్వరలోనే నిర్వాసితులకు శాశ్వత పట్టాలు పంపిణీ చేయనున్నారు.

కాలువకట్టపై నివాసాలు తొలగిస్తారన్న ప్రచారం జరిగిన ప్రతిసారీ నిర్వాసితులు వణికిపోయేవారు. ఎప్పుడు తమ ఇళ్లు ఖాళీ చేయాల్సి వస్తుందోనన్న భయంతో నిద్రలేని రాత్రులు గడిపారు. సొంత ఇంట్లోనే హక్కు లేని పరిస్థితి..భవిష్యత్తుపై భరోసా లేని జీవితం,ఇలా ఐదు దశాబ్దాలుగడిచిపోయాయి.తమసమస్యనుపరిష్కరించాలని కోరుతూ పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. మంత్రి నారాయణ ప్రత్యేక దృష్టి సారించడంతో పరిస్థితి మారింది. గత నెల 8 వ తేదీన కాలువకట్టపై పర్యటించిన మంత్రి సమస్యను స్వయంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. పేదల ఇళ్లకు శాశ్వత భద్రత కల్పించడంలో మరో మైలురాయిని అధిగమించారు.

తొలుత భగత్‌సింగ్ కాలనీలో 1,400 కుటుంబాలకు శాశ్వత పట్టాల సమస్యకు పరిష్కారం చూపిన మంత్రి, ఇప్పుడు సర్వేపల్లి కాలువకట్టపై మరో 1,215 కుటుంబాలకు పట్టాల మార్గం సుగమం చేశారు.రెండు ప్రాంతాల్లో కలిపి వేలాది కుటుంబాలకు శాశ్వత భరోసా కల్పించడం ద్వారా పేదల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తన చిత్తశుద్ధిని చాటుకుందని స్థానికులు చెబుతున్నారు.

**నాలుగు ప్రాంతాల్లో పండుగ వాతావరణం**

క్యాబినెట్ ఆమోదం వార్త తెలియగానే లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చిల్డ్రన్స్ పార్క్ రోడ్డు,స్టోన్ హౌస్ పేట ఉడ్‌హౌస్ సంగం, బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్ట్మెంట్ ఎస్ఎస్ చికెన్ సెంటర్,శెట్టిగుంటరోడ్ప్రాంతాల్లోసంబరాలునిర్వహించారు.సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారాయణ ,డీసీఎం పవన్ కళ్యాణ్ ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేసి పూలవర్షం కురిపించారు.స్వీట్లు పంచిపెట్టారు.రంగులు చల్లుకుని,బాణాసంచా కాల్చి ఆనందంవ్యక్తంచేశారు.

దాంతోకాలువకట్ట ప్రాంతమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది.

60 ఏళ్లుగా మమ్మల్ని పట్టించుకునేవారు లేరు. ఇళ్లు తొలగిస్తారన్న వార్త వచ్చిన ప్రతిసారీ భయంతో బతికాం. ఇప్పుడు మా పిల్లల భవిష్యత్తుకు భరోసా వచ్చింది. శాశ్వత పట్టాలు ఇప్పిస్తానని చెప్పి నెల రోజుల్లోనే హామీ నిలబెట్టుకున్న మంత్రి నారాయణకు ఆజన్మాంతం రుణపడి ఉంటాం,అంటూ నిర్వాసితులు భావోద్వేగానికి గురయ్యారు.

పేదల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిస్తోందని ఈ పరిణామం మరోసారి నిరూపించింది. సమస్యను గుర్తించడం నుంచి శాఖల సమన్వయం, క్యాబినెట్ ఆమోదం వరకు మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ చూపారు.టీడీపీ అంటే మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వం" అని మరోసారి రుజువైందని స్థానిక టీడీపీ నాయకులు పేర్కొన్నారు.రెండు తరాల నిరీక్షణ తర్వాత సర్వేపల్లి కాలువకట్ట కథలో కొత్త అధ్యాయం మొదలైందంటున్నారు.ఆరు దశాబ్దాల నిరీక్షణకు తెరదించి, 1,215 కుటుంబాలకు శాశ్వత భద్రత కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది.

పాలాభిషేక కార్యక్రమంలో కాలువకట్ట నిర్వాసితులతో పాటు నగర మేయర్ దేవరకొండ సుజాత,రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు,కార్పొరేటర్లు కర్తం ప్రతాప్ రెడ్డి,కిన్నెర మాల్యాద్రి,వెంకటేశ్వర రెడ్డి,టీడీపీ నాయకులు సాయిరాం,పెంచల చౌదరి,ఆంచూరు శ్రీనివాసులు,బీసీ బాబు,తిరుమలనాయుడు,కొండాప్రవీణ్,అన్నపూర్ణ,ఇంతియాజ్ ,జహీర్,మొయినుద్దీన్ ,జనసేన నేత గుణుకుల కిషోర్ ,మార్కెటింగ్ కమిటీ మెంబెర్ గుణుకుల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ బీసీ భవన్ లో జరిగిన మీటింగ్ లో పాల్గొన్న కొమెర దుర్గారావు

**జనసముద్రంన్యూస్, మాచర్ల, సెప్టెంబర్ 3:**

విజయవాడ గొల్లపూడి బీసీ భవన్లో ఆంధ్రప్రదేశ్ వడ్డెర వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మీటింగ్ గురువారం జరిగింది.

ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు మరియు స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఐకాన్ వడ్డే ఓబన్న వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులు అర్పించారు.

విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ భవనంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ మూడోవ పాలకమండలి సమావేశం జి.ఉమాదేవి, జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ వారి ఆధ్వర్యంల నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో..ఏపీ వడ్డెర కార్పొరేషన్ ఛైర్మన్ మల్లె ఈశ్వరరావు వడ్డెర మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పోరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు పాల్గొని అనేక విషయాలపై చర్చించి.. ప్రభుత్వ అధికారి జి.ఉమాదేవి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, బీసీ సంక్షేమ శాఖా మంత్రి ఎస్. సవితమ్మ కి,మా వడ్డెర సామాజిక వర్గానికి గౌరవపదమైన గవర్నర్ కోటాలో శాసన మండలి సభ్యులుగా అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రి మరియు కూటమి ప్రభుత్వమునకు





కృతజ్ఞతలు తెలియజేశారు. వడ్డెర సంక్షేమ & అభివృద్ధి కార్పొరేషన్ మూడువ బోర్డు మీటింగ్ వడ్డెర కుల బంధువులు అవసరాలు తెలుసుకొని తీర్మానించి (1)మా వడ్డెర సామజిక వర్గ ఆర్థిక అభివృద్ధి కోసం మైనింగ్ లో జివో 92&126 ను ఇచ్చిన మీకు రాష్ట్ర వడ్డెర సామజిక వర్గం తరపున తమరికి కృత్షతలు తెలియజేస్తూ ఆ జివోలు అమలు పరుచుటకు మైనింగ్ అధికారుల ద్వార వర్క్ షాప్ లు నిర్వహించి వడ్డెర్లకు క్వారీ లిజులు కేటయించాలని, (3)వడ్డెర సామజిక వర్గమునకు వడ్డెర కోపరేటివ్ సొసైటీలు 25 మంది సభ్యులతో ఏర్పాటు చేయమన్నారు. అయితే అంత మంది సభ్యులతో ఇబ్బందిగా ఉంటుంది అంటున్నారు సంఖ్యను కుదించి పాత పద్ధతిలో 12 నుండి 15 మంది సభ్యులతో కోపరేటివ్ సొసైటీలు నిర్మాణం చేయాలనీ, (4)వడ్డెర సామజిక వర్గానికి పంచాయతీ మున్సిపాలిటీ ఆర్&బి వర్కుల్లో నామినేషన్ పద్ధతుల్లో వర్కులు కేటాయించి భవన నిర్మాణ, రహదారులు, మట్టి పని కుల వృత్తి రంగాల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, (5)వడ్డెర సామజిక వర్గ కార్మికులకు చంద్రన్న బీమా అమలు చేసి నిరంతరం శ్రమిస్తున్న మా వడ్డెర్లకు వృత్తి రంగంలో ప్రమదం జరిగిన వారికీ ప్రత్యేక ఎక్స్రేషియా ఇచ్చి వారి కుటుంభాలను అందుకోవాలని, (5)వడ్డెర సామజిక వర్గనికి వడ్డెర కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసి వడ్డెర్లకు చేయూత నివ్వాలని, (6)మా వడ్డెర సామజిక వర్గన్ని ఎస్టీ జాబితాలో చేర్చుటకు సత్యపాల్ కమిటీని పునర్దించి క్యాబినెట్లో తీర్మానించి పార్లమెంటుకి పంపించాలని,

(7) మా వడ్డెర సామజిక వర్గన్ని స్థానిక సంస్థలలో జనాభ దామాషా ప్రకారం సముచిత స్థానం కల్పించాలని, (8)మా వడ్డెర సామజిక వర్గ కుల ధృవీకరణ పత్రంలో వ(డా ఒడ్డీలు, ఒడ్డి, వడ్డేలు అని వస్తుంది పలు ఇబ్బందులు పడుతున్నారు. కావున వడ్డెర, వడ్డె రాజులు అని పేరులను పొందుపరచి వడ్డెర బీసీ ఏ అని కుల ధృవీకరణ పత్రం అమలు చేయాలని 9) మా వడ్డెర సామజిక వర్గమునకు ఆదరణ-3 ద్వార ప్రస్తుత పనులలో అవసరమైన ఆధునిక పరికరాలు ఇవ్వాలని కోరారు.

# చంద్రబాబు నాయుడే మనందరికీ స్ఫూర్తిమన మాదిరి
## కొయ్యూరు సభలో టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి గిడ్డి ఈశ్వరి

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 3**

అల్లూరి జిల్లా కొయ్యురు నాయకుడు ఎలా పనిచేయాలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును చూసి నేర్చుకోవాలని, ఆయన నిరంతర శ్రమే అందరికీ స్ఫూర్తిదాయకమని టీడీపీ పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. బుధవారం కొయ్యూరులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, జీసీసీ మాజీ చైర్మన్ ఎం.వి.వి. ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

కొయ్యూరులో సభను చూసిన తర్వాత గెలిచినంత ఆనందంగా ఉందని ఈశ్వరి పేర్కొన్నారు.

అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు చిన్నచిన్న మనస్పర్థలతో దూరమైనా పెళ్లిళ్లు, పేరంటాల వంటి సందర్భాల్లో కలుసుకోవాల్సిందేనని, అదే విధంగా పార్టీ శ్రేణుల మధ్య ఉన్న చిన్నచిన్న విభేదాలను పక్కనపెట్టి ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. సభను విజయవంతంగా నిర్వహించిన ఎం.వి.వి. ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు.76 ఏళ్ల వయసులోనూ నవయువకుడిలా నిరంతరం పనిచేస్తున్న





చంద్రబాబు నాయుడే మనందరికీ ఆదర్శమని ఈశ్వరి అన్నారు.

ఒకరోజుఅరకు,మరోరోజు అనంతపురం, వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవం, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ వంటి కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజల కోసం రేయింబవళ్లు పనిచేస్తున్నారని వివరించారు. చెప్పిన మాటను ఆచరణలో పెట్టే నాయకుడే నిజమైన నాయకుడని, అలాంటి నాయకుడు చంద్రబాబు నాయుడు అని అన్నారు.

తెలుగుదేశం పార్టీలో కొనసాగడం తమ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. పవన్ కళ్యాణ్ పోటీ చేసిన 20 స్థానాల్లోనూ విజయం సాధించారని, కూటమిలోని చిన్నచిన్న లోపాలు, ఇబ్బందులను పక్కనపెట్టి మరో 15 ఏళ్ల పాటు రాష్ట్రంలో కూటమి పాలన కొనసాగాలని ఆకాంక్షించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని, 201419 మధ్య ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి వేగంగా సాగిందని తెలిపారు.గతంలో పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అనుభవించిన ఇబ్బందులను, పార్టీ శ్రేణులు ఎదుర్కొన్న కష్టాలను ఈశ్వరి గుర్తుచేశారు. సోషల్ మీడియా వేదికగా నారా లోకేష్, భువనేశ్వరి వ్యక్తిత్వాలను దెబ్బతీసేలా జరిగిన ప్రచారాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ఎక్కడైతే అవమానం ఎదురైందో అక్కడే గౌరవం పొందాలనే లక్ష్యంతో పనిచేసిన నారా లోకేష్ నేడు తన సత్తాను నిరూపించుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టూరిజం డైరెక్టర్ రమేష్ నాయుడు, శ్రీరామ్మూర్తి, పాడేరు ఏఎంసీ చైర్మన్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లక్షల రూపాయలు మంజూరు... లక్ష్యం శూన్యం

**- తూతూ మంత్రంగా మరమ్మత్తులు... సాగునీటి కోసం రైతులు తహతహ**
**- స్థానిక నాయకుల నిర్లక్ష్యం... అధికారుల ఆమ్యామ్యాలు... అభివృద్ధి పనులలో అవకతవకలు వెరసి రైతుల పాలిట శాపంగా తయారయింది.**

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది సెప్టెంబర్ 3**

అల్లూరి జిల్లా కొయ్యురు మండలం లో గల కొయ్యూరు మల్లికార్జున చెక్ డ్యాం మరమత్తు పనులు తూ తూ మంత్రంగా చేసి, లక్షల రూపాయలుస్వాహాచేసినట్టురైతులు ఆరోపిస్తున్నారు. ఈ చెక్ డ్యామ్ నీరు ఆధారంగా సుమారు 6 వందల ఎకరాలు వరి సాగు చేస్తున్నారు.

ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల వలన 20 ఎకరాల లోపే వరి నాట్లు వేశారు. అయితే చెక్ డ్యామ్ మరమ్మత్తు పనులు సక్రమంగా





చేయకపోవడం వలన వేసిన వరి నాట్లకు అంతంత మాత్రమేగానే నీరు అందుతుంది. నీరు లేక వరి నాట్లు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు దఫాలు చెక్ డాం మరమత్తులకు లక్ష రూపాయలు మంజూరైనప్పటికీ, సక్రమంగామరమ్మత్తులుచేయకపోవడంశోచనీయం.

ఈ సంవత్సరం వేసవికాలంలో లక్షల రూపాయలు చెక్ డ్యామ్ మరమ్మత్తులకు మంజూరు అయింది. మరమ్మత్తు పనులు సక్రమంగా చేయకపోగా, కుడి కాలువకు నీరు రాకుండా, కాలువలో అరడుగు ఎత్తులో కాంక్రీట్ వేయడం గమనార్హం. కావాలని కాంట్రాక్టర్ కాలువలో కాంక్రీట్ వేసినట్లు రైతుల ఆరోపిస్తున్నారు. దీనివలన కుడి ఎడమ కాలువలకు నీరు సమృద్ధిగా ప్రవహించకపోగా, వృధాగా పొర్లు గట్టునుండి నీరు లీక్ అయిపోతుంది. చెక్ డ్యామ్ మధ్యలో పూడిక తీసి, లీకేజీలను పూడ్చి ఉంటే, నీరు వృధా అయ్యేది కాదని, రైతులు సూచిస్తున్నారు. ఇంజనీరింగ్ సిబ్బంది పర్యవేక్షణ లోపం వలన కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా మరమ్మత్ పనులు చేసినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఉన్నతాధికారులు దర్యాప్తు నిర్వహించి, కుడి ఎడమ కాలువలకు సమృద్ధిగా నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

# కిడ్నీ స్టోన్స్‌పై అప్రమత్తత అవసరం
## నీరు తక్కువగా తాగడం.. ఆహారపు అలవాట్లతో పెరుగుతున్న సమస్య

**జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

ప్రస్తుత మానవ జీవనశైలిలో కిడ్నీ స్టోన్స్ సమస్యతో బాధపడుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రధానంగా శరీరానికి అవసరమైనంత నీరు తీసుకోకపోవడం, అధిక ఉప్పు, కొన్ని ఆహార పదార్థాలను అధికంగా తీసుకోవడం వంటి కారణాలతో మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడే అవకాశం ఉందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

కిడ్నీలో ఏర్పడిన రాయి మూత్రనాళంలోకి కదిలినప్పుడు నడుము, పొత్తికడుపు లేదా పక్క భాగంలో తీవ్రమైన నొప్పి రావచ్చు. మూత్రం పోయేటప్పుడు మంట, తరచుగా మూత్రం రావడం, మూత్రంలో రక్తం కనిపించడం, వికారం, వాంతులు వంటి లక్షణాలు కూడా కనిపించవచ్చు.


చిన్న పరిమాణంలో ఉన్న రాళ్లు కొన్ని సందర్భాల్లో సహజంగానే మూత్రం ద్వారా బయటకు వెళ్లే



అవకాశం ఉంటుంది. అయితే రాయి పరిమాణం, ఉన్న ప్రదేశం, మూత్రనాళంలో అడ్డంకి ఉందా లేదా అనే అంశాలను బట్టి వైద్యులు చికిత్సను నిర్ణయిస్తారు.

అవసరమైతే మందులు, షాక్‌వేవ్ చికిత్స లేదా ఇతర వైద్య విధానాలను సూచించవచ్చు.

కిడ్నీ స్టోన్స్ రాకుండా ఉండేందుకు రోజంతా తగినంత నీరు తాగడం, అధిక ఉప్పు తీసుకోవడం




తగ్గించడం, వైద్యుల సూచనల మేరకు ఆహారపు అలవాట్లను మార్చుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

జ్వరం, చలి, మూత్రం పూర్తిగా రాకపోవడం లేదా భరించలేని నొప్పి వంటి లక్షణాలు ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుతోనే నేరాల నియంత్రణ





**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 03/ జనసముద్రం న్యూస్ :**

గ్రామాల్లో నేరాల నియంత్రణకు, అసాంఘిక కార్యకలాపాల అడ్డుకట్టకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని సీతానగరం ఎస్ఐ ఎల్. శ్రీను నాయక్ అన్నారు. మునికూడలి గ్రామంలో సాని పిన్ని రామారావు దాతల సహకారంతో 10 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల అనుమానాస్పద కదలికలను గుర్తించవచ్చని, నేరాలు జరిగినప్పుడు నిందితులను పట్టుకోవడానికి బలమైన ఆధారాలు లభిస్తాయని తెలిపారు.

ప్రతి గ్రామంలోని ప్రజాప్రతినిధులు, దాతలు, ఆలయ కమిటీలు భాగస్వామ్యమై గ్రామాల భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మునికూడలి గ్రామంలో కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల దాతలను ఎస్సై అభినందించారు. ఇది ఇతర గ్రామాలకు ఆదర్శమని శ్రీను నాయక్ పేర్కొన్నారు.

# శిదిలావస్థలో కొండసంత ఎంపీపీ పాఠశాల భవనం..
## భయాందోళనలో విద్యార్థులు

**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్ తేది సెప్టెంబర్ 3**

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కొండసంత గ్రామంలోని ఎంపీపీ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల భవనం పైకప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని గ్రామస్తులు తెలిపారు.

ఈ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా కొనసాగుతున్న పాఠశాల భవనం ప్రస్తుతం పూర్తిగా పాడైపోయిందని, పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా నూతన భవనం నిర్మాణానికి ఇప్పటివరకు చర్యలు చేపట్టలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.విద్యార్థుల భద్రతను దృష్టిలో పెట్టుకుని పాత భవనాన్ని తొలగించి, కొండసంత గ్రామంలో వెంటనే నూతన పాఠశాల భవనం నిర్మించాలని గ్రామస్తులు, గ్రామ పెద్దలు





ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు. పాఠశాలభవనం మరింత ప్రమాదకరంగా మారకముందే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా గ్రామ పెద్దలు బుక్క చిన్నబ్బాయి, బుక్క ఈశ్వరరావు, బత్తల మురళి, కిముడు శంకరరావు, కిముడు రంగారావు, గ(రంగి కొండలరావు, ఆరిమెల కొండలరావు, లోత లింగమూర్తి, సరమండ ప్రవీణ్, కిముడు గణేష్, శ్రీను తదితర గ్రామస్తులు, యువత ప్రభుత్వాన్ని కోరారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి : 10 మంది అరెస్ట్



**తూర్పుగోదావరి/ సీతానగరం/ సెప్టెంబర్ 03/ జనసముద్రం న్యూస్ :**

స్థానిక మండలంలోని ఉండేశ్వరపురం గ్రామంలోని పామాయిల్ తోటలో పేకాట ఆడుతున్న స్థానిక, మిర్తిపాడు గ్రామాలకు చెందిన 10 మందిని బుధవారం రాత్రి పోలీసులు అరెస్ట్ చేశారు. పక్కా సమాచారంతో దాడి చేసిన పోలీసులు వారి వద్ద నుంచి 10,750 నగదు, ప్లేయింగ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శ్రీను నాయక్ తెలిపారు.

# శ్రీగంగాదేవి అమ్మవారి జాతరను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





**భీమవరం సెప్టెంబర్ 03 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం రెస్ట్ హౌస్ రోడ్డులోని శ్రీగంగాదేవి అమ్మవారి దేవస్థానంలో ఆలయ కమిటీ, జాలర్ల సంఘం సొసైటీ ఆధ్వర్యంలో అమ్మవారి జాతర మహోత్సవాన్ని గురువారం రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. అమ్మవారిని దర్శించుకుని పూజ కార్యక్రమాలతో అమ్మవారి జాతరను ప్రారంభించారు. ఆలయ కమిటీ, జాలర్ల సంఘం సొసైటీ సాంప్రదాయ బద్ధంగా ప్రతి సంవత్సరం అమ్మవారి జాతరను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆలయ కమిటీ, జాలర్ల సంఘం సొసైటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# బాపిరాజు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే అంజిబాబు


**భీమవరం సెప్టెంబర్ 3 జనసముద్రం ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం నియోజక వర్గ టీడీపీ నాయకులు బొంబే స్వీట్స్ అధినేత పొత్తూరి బాపిరాజు తల్లి సరస్వతమ్మ (92) మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) గురువారం పరామర్శించారు. బాపిరాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. టిడిపి



జిల్లాఅధ్యక్షులు మంతెన రామరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నాగార్జునసాగర్ నీటిమట్టం వివరాలు



**జన సముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 03**

నాగార్జునసాగర్ నీటి మట్టం 535.6 అడుగులు ఉంది ఇది 179.2 8 54 టీఎంసీ ల కు సమానం కాగా నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు ఇది 312.04 ఐదు సున్నా టీఎంసీలకు సమానం నాగార్జునసాగర్ ఇన్ ఫ్లో వాటర్ గా 24 వేల 339 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతుంది నాగార్జునసాగర్ కు డి జల విద్యుత్ కేంద్రం ద్వారా 6 553 క్యూసెక్కులు ఎడమ కాలువ ద్వారా 6 807 క్యూసెక్కులు ఎస్ఎల్బీసీ ద్వారా 2000 క్యూసెక్కులు ఎల్ఎల్సీ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దిగువకు 24339 క్యూసెక్కుల నీరు దిగువుకు వెళుతుంది

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram